

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
మంగళవారం 9 సెప్టెంబర్ 2025 పేజీలు 11


### గోదావరి పేస్ 2,3. ప్రాజెక్టుకు

# శంకుస్థాపన

## సీఎం రేవంత్ రెడ్డి

- 7360 కోట్లు వ్యయంతో త్రాగు నీరు సరఫరా పథకం
- 2027 నాటికి 20 టీఎంసీల నీరు అందుబాటులోకి
- నగర తాగునీటి అవసరాల కోసం 17.5 టీఎంసీ 2.5 టీఎంసీ
- భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ప్రాజెక్టులు..
- గోదావరి ఫేజ్-2,3 ప్రాజెక్టుకు శ్రీకారం
- అదనంగా 20 టీఎంసీల గోదావరి జలాల తరలింపు..
- 2030 వరకు ఏర్పడే డిమాండును తీర్చవచ్చు
- తాగునీటి అవసరాలతో పాటు మూసీ ప్రక్షాళనకూ ఉపయోగం
- ఇప్పటికే గోదావరి మొదటి దశ ద్వారా 172 ఎంజీడీల నీరు సరఫరా



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత.. కాంగ్రెస్ ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేస్తోంది. ప్రధానంగా ప్రజలకు అవసరమైన త్రాగునీటి సరఫరాలాంటి మౌలిక సదూపాయాలకు పెద్దపీట వేస్తోంది. అందులో భాగంగా హైదరాబాద్ నగరానికి 20 టీఎంసీల అదనపు నీటిని తరలించడానికి, మూసీ పునరుజ్జీవనంకోసం జంట జలాశయాలను గోదావరి నీటితో నింపడానికి రూ. 7,360 కోట్ల వ్యయంతో గోదావరి తాగునీటి సరఫరా పథకం ఫేజ్-2%ఁ%3 ప్రాజెక్టుకు సోమవారం గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు.అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... హైదరాబాదు నగర ప్రజల దాహార్తిని తీర్చేందుకే గోదావరి జలాల తాగునీటి పథకం తీసుకొచ్చినట్లు సీఎం అన్నారు. వరద నియంత్రణ కోసమే ఉస్మాన్ సాగర్ హిమాయత్ సాగర్ జంట జలాశయాలను నిర్మించారు. పీజేఆర్ తాగునీటి జలాల కోసం పోరాటం చేశారని గుర్తు చేశారు. గతంలో నగరాన్ని మూసీ ముంచెత్తినప్పుడు నిజాం రాజు ప్రఖ్యాత ఇంజినీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య సేవలను వినియోగించుకున్నారని గుర్తు చేశారు.ఈ సందర్భంగా నల్గొండ జిల్లాలో పాదయాత్ర చేసినప్పుడు మూసి ప్రక్షాళన చేయాలని ప్రజలు కోరినట్లు చెప్పారు. సమస్యలు సృష్టించిన సమన్వయంతో ముందుకు వెళ్తామని సీఎం అన్నారు. త్రాగునీరు అందించేందుకు ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఎవరు అడ్డు వచ్చినా ఈ పథకాన్ని పూర్తి చేస్తామని అన్నారు, నల్లగొండ జిల్లా ప్రజల కోసమే

మిగతా 2లో

### ప్రజలు సమర్పించిన ఆర్జీలపై

# అధికారులు స్పందించాలి

## జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జిల్లాలోని వివిధ ప్రాంతాలనుంచి ప్రజలు అందజేసిన ఆర్జీలపై సత్వరమే అధికారులు స్పందించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ముకుందరెడ్డి,కదిరవన్ పలనీతో కలెక్టర్ ప్రజలనుంచి ఆర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందజేసిన దరఖాస్తులను అధికారులు పరిశీలించి, తక్షణమే వాటిని పరిష్కరించేందుకు సంబంధిత అధికారులను తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వికలాంగులు,వయో వృద్ధులు వాట్సాప్ నెంబర్‌ద్వారా వచ్చే ఆర్జీలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను సూచించారు. సి.ఎం. ప్రజావాణిద్వారా వచ్చిన దరఖాస్తుల పురోగతిపై ఆమె సమీక్షించారు. పెండింగ్‌లోఉన్న ఆర్జీలపై జాప్యం లేకుండా ప్రత్యేక దృష్టిని సారించి, త్వరగా వాటిని పరిష్కరించాలని ఆమె సూచించారు. జిల్లాలో నిర్వహిస్తున్న గ్రీవెన్స్‌లో వచ్చిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి, అవసరమైతే క్షేత్రస్థాయిలో పర్యటించి, త్వరితగతిన పరిష్కరించి పెండింగ్ లేకుండా చూడాలన్నారు. ప్రజావాణిలో 136 ఆర్జీలు అందాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ. వెంకటాచారి,సికింద్రాబాద్ డివిజన్ ఆర్డీవో పి. సాయిరాం, హైదరాబాద్ డివిజన్ ఆర్డీవో కె. రామకృష్ణ,సి.పి.ఓ. డా. సురేందర్,డి.ఎం.అండ్ హెచ్.ఓ.డా. వెంకటి,హౌసింగ్ పి.డి., ఆశోక్ చక్రవర్తి, బి.సి.,ఎస్సీ,ఎస్టీమైనార్టీ సంక్షేమ అధికారులు జి. ఆశన్న, కొటాజీ,ఇలియాస్ అహ్మద్,జి. ఎం. ఇండస్ట్రీస్ పవన్‌కు మార్‌తోపాటు వివిధ శాఖల అధికారులు, ఆర్జీదా రులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్‌లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేయండి

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్ పల్లి మేజర్ న్యూస్, : ప్రతి ఒక్కరు కూడా జూబ్లిహిల్స్ నియోజక వర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కార్యకర్తలకు సూచించారు. సోమవారం సాయంత్రం ఎర్రగడ్డ డివిజన్ ఇంచార్జ్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో ఎర్రగడ్డ సంషీర్ ఫంక్షన్ హాల్లో బిఆర్ఎస్ పార్టీ బూత్ స్థాయి కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ..ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ . గత కేసిఆర్ పరిపాలనలో

మిగతా 2లో



# గోదావరి పేస్ 2,3. ప్రాజెక్టుకు శంకుస్థాపన







**మొదటి పేజీ తరువాయి :**మూసి నది ప్రక్షాళన చేస్తున్నాం ,ఈ పథకం ద్వారా హైదరాబాదు మహానగర తాగునీటి సమస్య కాకుండా నల్లగొండ ఫ్లోరైడ్ సమస్య తీరుతుంది. మూసీ నది ప్రక్షాళన ఎందుకు చేయకూడదు చెప్పాలని, త్వరలోనే మహారాష్ట్ర ముఖ్యమంత్రినీ కలుస్తానని సీఎం అన్నారు.ప్రపంచ దేశాల్లో హైదరాబాద్ గొప్ప నగరంగా నిలవబోతోందని అన్నారు. శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డి తో పాటు ఈ మంత్రి శ్రీధర్ బాబు హైదరాబాద్ ఇన్చార్జి పొన్నం ప్రభాకర్ రాజేందర్ నగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు లోపల నాయకులు అందరూ కార్యక్రమంలో పాల్గొన్నారు.జలమండలి ఎండి అశోక్ రెడ్డి ఐఏఎస్ ప్రారంభ ఉపన్యాసంలో మాట్లాడుతూ... హైదరాబాద్ మహానగరానికి త్రాగునీటి అవసరం 2030 నాటికి దాని డిమాండు ఏ విధంగా ఉంటుందో వివరించారు, గౌరవ ముఖ్యమంత్రి హైదరాబాద్ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని తీసుకొస్తున్న ప్రాజెక్టు గోదావరి పేస్టు 2,3 త్రాగునీటి సరఫరా పథకం మూసి ప్రక్షాళన వంటి ప్రాజెక్టులు ఎంతో ఉపయోగమన్నారు. ప్రస్తుతం హైదరాబాద్ తాగునీటి అవసరాలకు అన్ని సోర్సుల నుంచి 580 ఎంజీడీల నుంచి 600 ఎంజీడీల నీరు సరఫరా చేస్తున్నారు. 2030వ సంవత్సరం వరకు నీటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని 300 ఎంజీడీల అదనపు జలాలను సరఫరా చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. గోదావరి నది నుంచి మొత్తం 30 టీఎంసీల నీరు వాడుకునే వెసులుబాటు ఉండటంతో.. అదనపు జలాల కోసం గోదావరి ప్రాజెక్టు ఫేజ్-2,3 లను రూపకల్పన చేసింది. 2027 సంవత్సరం వరకు.. హైదరాబాద్ నగర తాగునీటి డిమాండ్ 835 ఎంజీడీలకు పెరుగుతుంది. 2047 నాటికి ఈ సంఖ్య 1114 ఎంజీడీలుగా ఉండనుంది. అందులో భాగంగానే ఈ ప్రాజెక్టు పనులను ప్రారంభించనుంది.గోదావరి డ్రికింగ్ వాటర్ సప్లై పథకం ఫేజ్-1 కింద.. నగర ప్రజల నీటి అవసరాల కోసం ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి జలమండలి ఇప్పటికే 10 టీఎంసీల నీరు తరలిస్తోంది. తాజాగా పథకంలో రెండు దశల ద్వారా మల్లన్న సాగర్ రిజర్వాయర్ నుంచి మరో 20 టీఎంసీల నీరు వాడుకునే అవకాశం ఉంది. ఈ 20 టీఎంసీల్లో.. 17.5 టీఎంసీలు నగర ప్రజల తాగునీటి అవసరాలకు పోగా, మూసీ ప్రక్షాళనలో భాగంగా.. జంట జలాశయాలను పునరుజ్జీవనం చేసేందుకు మిగిలిన 2.5 టీఎంసీలను ఉపయోగించనున్నారు. ఈ ప్రాజెక్టు వల్ల రెండు లాభాలున్నాయి. ఒకటి హైదరాబాద్ ప్రజల దాహార్తి తీర్చడం, రెండోది.. మూసీ ప్రక్షాళన, జంట జలాశయాల పునరుజ్జీవం చెయ్యడం.ఈ ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్ ను.. వాప్ కోస్ అనే కంపెనీ సిద్ధం చేసింది. ఇందులో పంప్ హౌజ్ లు, సబ్ స్టేషన్లు, మల్లన్న సాగర్ నుంచి ఘన్ పూర్ వరకు 3000 ఎంఎం డయా భారీ పైపు లైన్ నిర్మించనున్నారు. అంతే కాకుండా ఘన్ పూర్, శామీర్ పేట్ వద్ద 1170 ఎంఎల్డీల సామర్థ్యంతో నీటి శుద్ధి కేంద్రాన్ని (డబ్ల్యూటీపీ) నిర్మించనున్నారు. ఘన్ పూర్ నుంచి ముత్తంగి వరకు పంపింగ్ మెయిన్ నిర్మాణంతో పాటు.. ఇతర పనులు చేపట్టనున్నారు. రెండేళ్లలో ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. గోదావరి డ్రింకింగ్ వాటర్ సప్లై స్కీమ్ ఫేజ్ -2%ఒ%3 ద్వారా 300 ఎంజీడీల నీరు సరఫరా చేస్తారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారు అదేవిధంగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మహిళలు జలమండలి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# జూబ్లీహిల్స్‌లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేయండి

**మొదటి పేజీ తరువాయి :**జరిగిన అభివృద్ధి ..సంక్షేమం ప్రజలకు గుర్తు చేస్తూ.. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం లో జరుగుతున్న విధ్వంసాన్ని వివరిస్తూ ముందుకు వెళ్లాలని అన్నారు. ఇప్పటికే ప్రజలు కేసీఆర్ నాయకత్వంలో మళ్లీ తెలంగాణ పూర్వవైభవం రావాలన్న ఆశతో ఉన్నారని గుర్తు చేశారు.. దేశంలో ఎక్కడా లేని పథకం కళ్యాణ లక్ష్మి.. షాదీ ముబారక్.. అన్ని పండుగలకు ప్రోత్సాహకాలు..అందించారు అని ఆయన అన్నారు...అబద్ధాలు చెప్పి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ చెప్పిన ఒక్క హామీ నెరవేర్చలేదు అని ఎద్దేవా చేశారు...ఇవన్నీ కూడా ప్రజల కు వివరించాలి అని తెలిపారు...ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ సతీష్ అరోరా, కార్పొరేటర్ లు ముద్దం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, జూపల్లి సత్యనారాయణ, మందడి శ్రీనివాసరావు, మహేశ్వరీ శ్రీహరి, మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్, మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు, తూము శ్రవణ్ కుమార్, ఎర్రగడ్డ డివి జన్ అధ్యక్షులు సంజీవ్, కెపిహెచ్బి డివిజన్ అధ్యక్షులు కృష్ణా రెడ్డి, పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు..

## భవానీపురం వీకర్ సెక్షన్ కాలనీలో పేద ప్రజల ఇండ్లకు ఇంటి నంబర్లు కేటాయించాలని డీసీకి రఘునాథ్ రెడ్డి వినతి

మియాపూర్,మేజర్ న్యూస్ : చందానగర్ డివిజన్ భవానీపురం వీకర్ సెక్షన్ కాలనీలో పేద ప్రజల ఇండ్లకు నంబర్లు కేటాయించాలని, చందానగర్ డివిజన్ పరిధిలో కొత్తగా బతుకమ్మ కుంటలను ఏర్పాటు చేయాలని చందానగర్ డిప్యూటీ కమిషనర్ కు చందానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రఘునాథ్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. చందానగర్ డివిజన్‌లోని భవానీపురం వీకర్ సెక్షన్ కాలనీలో నివసిస్తున్న నిరుపేదల ఇళ్లకు నంబర్లను కేటాయించాలని, రానున్న దసరా పండుగను దృష్టిలో ఉంచుకుని బతుకమ్మ కుంటలకు మరమ్మతులు చేపట్టాలని చందానగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రఘునాథ్ రెడ్డి చందానగర్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ శశికళకు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ భవానీపురం వీకర్



సెక్షన్ కాలనీలో దశాబ్దాలుగా సుమారు అరవై గజాల స్థలంలో పేద ప్రజలు నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తున్నారని, వారి ఇళ్లకు నంబర్లు లేకపోవడంతో అనేక ప్రభుత్వ పథకాలకు దూరమవుతున్నారని తెలిపారు. తక్షణమే వారి ఇళ్లకు నంబర్లు కేటాయించాలని కోరారు. అదే విధంగా దసరా పండుగ సందర్భంగా బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా జరుగుతాయి కాబట్టి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా డివిజన్ పరిధిలోని బతుకమ్మ కుంటలకు వెంటనే మరమ్మ తులు చేయించాలని డిప్యూటీ కమిషనర్‌ను కోరారు. పలు కాలనీల్లో బతుకమ్మ కుంటలు లేవని, కొత్తగా బతుకమ్మ కుంటలు ఏర్పాటు చేయాలన్నారు.

# స్వరరాగ గంగా ప్రవాహమే!!



శ్రీ హనుమాన్ కల్చరల్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో త్యాగరాయగానసభలో సినీ సంగీత విభావరి జరిగింది.ఏదో ఏదో ఏదో గిలిగింత ఏమిటీ వింత. .హే కృష్ణ ముకుందా మురారి..స్వరరాగ గంగా ప్రవాహమే...తదితర పాటలను సింగర్స్ పాడారు.ఆదినారాయణ బృందం ఈవెంట్ ను నిర్వహించారు. శంకర్ ఆదినారాయణ పాడిన పద్యాలు అద్భుతం..!! : **ముషీరాబాద్‌మేజర్ న్యూస్**



మూసా పేటలో పంచశీల ఉన్నత పాఠశాల లో సోమవారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు, ప్రపంచ అక్షరాస్యత దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పంచశీల శ్రీనివాస్ ఉపాధ్యాయుల ప్రాముఖ్యత చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఉన్నారు .- కూకట్ పల్లి మేజర్ న్యూస్:

## ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

# అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం



కొండాపూర్,మేజర్ న్యూస్ : చందానగర్ పరిధిలోని న్యూ గుడ్ షెఫర్డ్ హైస్కూల్ లో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ విద్యార్థిని విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పండ్లు, బిస్కెట్లు అందజేశారు. ఈ సందర్భంగా రామస్వామి యాదవ్ మాట్లాడుతూ మానవుని సర్వతోముఖాభివృద్ధి కేవలం విద్య తోనే సాధ్యమని అన్నారు. ప్రపంచంలో చాలా దేశాల వెనుకబాటు తనానికి కారణం నిరక్షరాస్యత అని భావించి %ఖచీజుూజూ% అక్షరాస్యతా దినోత్సవాన్ని ప్రపంచమంతటా ఒక ప్రత్యేకమైన నినాదంతో నిర్వహిస్తుందని తెలిపారు. ఈ సంవత్సరపు నినాదం డిజిటల్ యుగంలో అక్షరాస్యతను ప్రోత్సహించడమని, దీని ప్రధాన ఉద్దేశ్యం విద్య ప్రాథమిక హక్కుగా, వ్యక్తిగత, సామాజిక అభివృద్ధిలో కీలక భాగమే అని తెలియజేయడం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మెర్సి, అధ్యాపకులు శోభ, అంజలి, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శివరామకృష్ణ, అమ్మయ్య చౌదరి, పాలం శ్రీను, విష్ణు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# 1,11,111/ రూపాయలు పలికిన వి 4 యు యూత్ గణనాథుడి లడ్డూ

### వేలం పాటలో దక్కించుకున్న ఓ.వి.ఆర్ కుమార్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిదిలోని శాతవాహన నగర్ కాలనీ వి 4 యు యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి లడ్డూ ప్రసాదం వేలం పాటలో 1,11,111/ లక్షల రూపాయలు పలికింది. స్వామి వారి లడ్డూ ప్రసాదాన్ని వేలం పాటలో సత్యసాగర్ కాలనీ మాజీ అద్యక్షుడు ఓ.వి.ఆర్ కుమార్ దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో విక్రమ్, మనీష్, రాహుల్, మనోహర్, రామక్రిష్ణ, నాగరాజ్, శివ, అభి, రఫత్ తదితరులు పాల్గొన్నారు.

# పుస్తక ప్రేమికులచే 'మరో గ్రంథాలయ ఉద్యమ ర్యాలీ!!'

- ర్యాలీ అనంతరం సభ పెట్టుకునేందుకు లైబ్రరీలో సమావేశ మందిరం అనుమతి ఇవ్వని లైబ్రరీ సిబ్బంది!!
- విధిలేక మర్రిచెట్టుకింద ఎండలో సభ నిర్వాహణ!
- లైబ్రరీ వ్యవస్థ పనితీరుపై హైకోర్టులో పిల్ ,ఆర్టీఐ ద్వారా నిరంతరం పహారా : సాహితీకారుల సూచన
- ప్రభుత్వం సెస్‌నిధులను లైబ్రరీల అభివృద్ధికే కేటాయించాలి-వక్తల డిమాండ్








ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : లైబ్రరీలు రీడింగ్ హాల్స్‌గా మారాయని, వారికి ప్రభుత్వం రీడింగ్ హాల్లోను విడిగా నిర్మించాలని సీనియర్ సంపాదకులు,కవి కే.శ్రీనివాస్ అన్నారు. ప్రభుత్వం రచయితల పుస్తకాలు కొనడం లేదని,సిబ్బంది రిక్రూట్ మెంట్ లేక లైబ్రరీ స్టాఫ్ సరిపడాలేదని అన్నారు.ప్రభుత్వం చెల్లించే సెస్ నేరుగా గ్రంథాలయాల అభివృద్ధికే ఉపయోగించాలని సూచించారు.రచయిత్రి సత్యవతి మాట్లాడుతూ గ్రంథాలయకు వస్తున్న సెస్ నిధులు, వాటిని ఖర్చు చేస్తున్న విధానాలపై హైకోర్టులో పిల్ వేస్తామన్నారు. అదేవిధంగా గ్రంథాలయ వ్యవస్థ పనితీరు పై నిరంతరం ఆర్‌టీఐ సమాచార హక్కుచట్టం ఉపయోగించి సమాచారం తెలుసుకుంటామన్నారు. గ్రంథాలయ అభివృద్ధిని ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని జూలూరు గౌరీశంకర్ అన్నారు.గ్రంథాలయ ఉద్యమం నిరంతరం ఉండాలని కోరారు. తెలంగాణ సాహి త్య అకాడమీ కార్యదర్శి బాలాచారి మాట్లాడుతూ కవులు,రచయితలు పుస్తకప్రేమికులు మరో గ్రంథాలయ ఉద్యమ ర్యాలీనిర్వహించడం గొప్పగా ఉందన్నారు. అభినందించారు. అకాడమీ ఆధ్వర్యంలో తెలంగాణలో సాహిత్యవికాసానికి కృషిచేస్తున్నామన్నారు.ఈ ర్యాలీ గ్రంథాలయ పరిషత్ అధ్యక్షులు రియాజ్ పాల్గొన్న ర్యాలీ, కానీ ర్యాలీ అనంతరం పుస్తకప్రేమికులు సభ పెట్టుకునేందుకు లైబ్రరీలో మొదటి అంతస్తు సమావేశ మందిరాన్ని ఇవ్వడానికి గ్రంథాలయ సిబ్బంది విముఖత చూపడంతో ర్యాలీ నిర్వాహకురాలు బండారు విజయ ఆగ్రహం వ్యక్తం చేసారు. ఏం చేయాలో తోచక ర్యాలీ లో పాల్గొన్న వారు ప్రాంగణంలో మర్రిచెట్టుకింద నిల్చుని ఎండలోనే సభను నిర్వహించకోవాల్సి రావడం బాధాకరం!! గ్రంథాలయ సిబ్బంది ప్రవర్తన పై ర్యాలీ నిర్వాహకులు ఆగ్రహం చూపారు. బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రం నుండి సిటీసెంట్రల్ లైబ్రరీ వరకు 'మరో గ్రంథాలయ ఉద్యమం'- బండారు విజయ, కాసుల రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు.తెలంగాణ గ్రంథాలయ పరిషత్ అధ్యక్షులు, పూర్వ అధ్యక్షులు డా.ఎండీ రియాజ్, డా.అయాచితం శ్రీధర్, సినీదర్శకుడు నర్సింగ్‌రావు,ఆంధ్రజ్యోతి పూర్వ సంపాదకులు కే.శ్రీనివాస్, తెలంగాణ సాహిత్యఅకాడమీ కార్యదర్శి బాలాచారి, పూర్వ అధ్యక్షులు జూలూరు గౌరీశంకర్ ,తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాళేశ్వరం శంకరం, సీనియర్‌జర్నలిస్టు జయసూర్య, జర్నలిస్టు ప్రజాఉద్యమకారుడు వేణుగోపాల్, బుక్‌ఫెయిర్ అధ్యక్షులు యాకూబ్, వాసు, కవులు ,రచయితలు ఈ ర్యాలీలోపాల్గొన్నారు.సైదానాయక్(కోదాడ) భూపతి వెంకటేశ్వర్లు , రాపోలు సుదర్శన్(అరసం), తంగెళ్ళపల్లి,మోత్కూరు శ్రీనివాస్, కోయి కోటేశ్వరరావు సిటీకాలేజీ, ఉదయలక్ష్మి, ఉమ్మడి నల్గొంజజిల్లా నుండి వచ్చిన గ్రంథాలయ ఉద్యమకారులు-సుధాకర్(మిర్యాలగూడ), వేనేపల్లి పాండురంగారావు, కస్తూరి ప్రభాకర్, కిరణ్మయి ర్యాలీ లో పాల్గొన్నారు. సంహిత ఉషారాణి సత్యవతి,ఆర్కే, విమల,వీఆర్‌ఆర్ డప్పుబృందం ఏ.పుల్లారావు ముదిగొండ ఆధ్వర్యంలో పాల్గొన్నారు.గ్రంథాలయ సిబ్బంది-కృష్ణారెడ్డి, వరప్రసాద్, మహేశ్‌గౌడ్,జంగారెడ్డి,మహేందర్ ఈ ర్యాలీలో పాల్గొన్నారు.ప్రతి పాఠశాలలో గ్రంథాలయాల ఏర్పాటుకు ప్రభుత్వం విద్యాశాఖ చొరవ చూపాలని, నగరంలో కమిషినర్ పుస్తకపఠనం వ్యాప్తికి దోహదపడాలని, రాష్ట్ర విధ్యాశాఖ లైబ్రరీల బాగుకోసం కృషిచేయాలని సభలో పాల్గొన్న రచయితలు కోరారు.పిల్లలచే పుస్తకాలు చదివించాలని, ఇంటింటా గ్రంథాలయాలను నిర్మించాలని,సంచార గ్రంథాలయాలను నిర్వహించాలని.పల్లెల్లో రీడింగ్ రీడింగ్ సెంటర్స్ ఏర్పాటు చేయాలని కోరారు.పిల్లలకు సాహిత్యాన్ని పరిచయం చేయాలని కోరారు. ఇంజనీర్ .పుస్తప్రేమికుడు జీడిపల్లి సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇండియా 2020, వివేకానందసాహిత్యం, ది వీక్ మ్యాగ్‌జైన్‌లను పంపిణీచేసారు. మిలియన్ పుస్తకాల పంపిణీ తన లక్ష్యమని సురేందర్ రెడ్డి పేర్కొనడం విశేషం!!

# అనురాగ్ యూనివర్సిటీతో చేతులు కలిపిన ఎక్స్‌డిలింక్స్ ఏరోస్పేస్ ల్యాబ్స్




అమీర్ పేట,మేజర్ న్యూస్:అంతరిక్ష పరిశోధనలు,ఆవిష్కరణల్లో ముందంజలో నిలవాలనే లక్ష్యంతో అనురాగ్ యూనివర్సిటీ కీలక ముందడుగు వేసింది.ఉపగ్రహ రంగంలో అద్భుత విజయాలు సాధిస్తున్న హైదరాబాద్‌కు చెందిన అంతరిక్ష సాంకేతిక స్టార్టప్,ఎక్స్‌డిలింక్స్ ఏరోస్పేస్ ల్యాబ్స్‌తో సహకరించేందుకు ముందుకు వచ్చింది.ఈ మేరకు రెండు సంస్థల మధ్య అవగాహన ఒప్పందం కుదుర్చుకోనున్నాయి. ఎక్స్‌డిలింక్స్ ఏరోస్పేస్ ల్యాబ్స్‌ను సందర్శించిన సందర్భంగా, ఆ సంస్థ ప్రతినిధులు తమ అధునాతన ఆవిష్కరణలను అనురాగ్ యూనివర్సిటీ బృందానికి వివరించారు.కేవలం 10 నెలల్లోనే రూపొందించి,2023 ఫిబ్రవరిలో ఇస్రో ప్రయోగించిన ఎస్‌ఎస్‌ఎల్‌వి-డి2 ద్వారా విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టిన భారతదేశపు తొలి సాఫ్ట్‌వేర్-డిఫైన్డ్ నానోశాటిలైట్ జానుస్-1 గురించి తెలియజేశారు.అలాగే,150 కిలోల బరువు గల ఎక్స్‌డీశాట్-ఎం600 అనే ఉపగ్రహ ప్లాట్‌ఫామ్‌ను అభివృద్ధి చేయడం, భారతదేశపు తొలి ప్రైవేట్ ఎల్-బ్యాండ్ ఎస్ఏఆర్ శాటిలైట్‌ను నిర్మించడానికి ఇతర సంస్థలతో వ్యూహాత్మక భాగస్వామ్యాలు కుదుర్చుకోవడం వంటి విషయాలను కూడా వారు వెల్లడించారు.ఈ సందర్శన అనంతరం అనురాగ్ యూనివర్సిటీ,ఎక్స్‌డిలింక్స్ ఏరోస్పేస్ ల్యాబ్స్ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది.ఈ ఒప్పందం ద్వారా విద్యార్థులకు శిక్షణ,ఇంటర్న్‌షిప్‌లు,మరియు యూనివర్సిటీ నిర్మించే ఉపగ్రహాల అభివృద్ధి,ప్రయోగానికి నిపుణుల మార్గదర్శనం వంటి కార్యక్రమాలు చేపట్టనున్నారు.ఈ చొరవ విద్యార్థులు, అధ్యాపకులకు ఉపగ్రహాల తయారీలో చేతులు కలిపేందుకు,భారతదేశ అంతరిక్ష పరిశోధనా రంగానికి తమ వంతు సహకారాన్ని అందించేందుకు కొత్త మార్గాలను తెరుస్తుంది.ఈ సందర్భంగా అనురాగ్ యూనివర్సిటీ ప్రతినిధులు మాట్లాడుతూ,ఈ సహకారం మా విద్యా సంస్థకు ఒక మైలురాయి వంటిది.ఇది మా విద్యా, పరిశోధనా సామర్థ్యాలను బలోపేతం చేయడమే కాకుండా,మా విద్యార్థులను భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న అంతరిక్ష సాంకేతిక వ్యవస్థలో భాగం చేస్తుంది.ఈ అమూల్యమైన అనుసంధానాన్ని సాధ్యం చేసినందుకు డాక్టర్ అభిరామ్ (ఈఈఈ డిపార్ట్‌మెంట్)కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం అని అన్నారు.

# అక్షరాస్యతను పెంచాలి



హయత్ నగర్, మేజర్ న్యూస్: ప్రపంచ అక్షరాస్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ లో ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో సోమవారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సురేష్ బాబు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అక్షరాస్యత డేట్ పెంచాల్సిన అవసరం ఉందని, ఇందుకోసం విద్యార్థులు బాధ్యతగా తమ చుట్టుపక్కల ఉన్న నిరక్షరాస్యులకు విద్యను బోధించాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఇందిరా, అడమిక్ కోఆర్డినేటర్ నరసింహ, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భానుమతి జయంతి




ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ప్రతిభ సామర్థ్యం గల కళాకారులను స్వచ్ఛంద సంస్థలు సాంస్కృతిక సంస్థలు గౌరవిస్తున్నాయి ప్రభుత్వాలు గుర్తిస్తే వారికి ప్రోత్సాహం మరింత వస్తుందని వంశీ సంస్థల అధినేత వంశీ రామరాజు అన్నారు శ్రీ త్యాగరాయ గానసభ లోని కళా మారుతి కళా వేదిక పై వంశీ ఇంటర్నేషనల్ నిర్వహణ లో వి ఖ్యాత నటి దర్శకుడు భానుమతి 101 వ జయంతి సందర్భంగా ప్రముఖ గాయని పాల్వంచ అనురాధ కు వంశీ భానుమతి గ్లోబల్ మ్యూజిక్ అవార్డ్ 2025 ప్రదానం సభ జరిగింది పురస్కార ప్రదాత వంశీ రామరాజు మాట్లాడుతూ మధురమైన విభిన్న స్వరం తో సినిమా లలో పాటలు పాడిన ఉత్తమ నటి భానుమతి మంచి రచయిత్రి కూడా అని కొని యాడారు సంఖ్య శాస్త్ర వేత్త దైవజ్ఞ శర్మ తమ అభినందన తెలిపారు తొలుత వై ఎస్ రామ కృష్ణ నూకల ప్రభాకర్ రేవతి శ్రీదేవి తదితరులు భానుమతి సినిమా లలో సహా గాయకులతో కలసి పాడిన పాటలు మధురం గా ఆలపించారు సుధామయి వ్యాఖ్యానం చేశారు సుంకర పల్లి శైలజ కార్యక్రమ నిర్వహణ చేశారు

# రవీంద్రనాయక్ యాదిలో. ..!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : రవీంద్ర నాయక్ మెమోరియల్ సాంస్కృతిక సేవా సంస్థ ప్రారంభం అయింది.త్యాగరాయ గానసభ లో ఈ వేడుక జరిగింది.రవీంద్ర నాయక్ అవార్డ్స్ 2025 ప్రధానం చేశారు.నాగ్ ఈవెంట్స్ ఏంటర్టైన్మెంట్స్ కార్యక్రమాన్ని నిర్వహించింది.నాగేంద్ర నాయక్ సమన్వయం చేశారు.పద్మశ్రీ కేతావత్ సోమ్లాల్ రాందాస్ తేజావత్ దైవజ్ఞ శర్మ ఆర్పీఎం రాజు శ్రీనివాస్.పి గ్లోబల్ స్కూల్ కల్లూరి రాజకుమార్ భిక్షు నాయక్ ప్రత్యూష సినీ నటి రాజు రిథం ప్లేయర్ చంద్రముఖి చంద్ర శేఖర్ సావిత్రి పద్మ శిరీష బోడ శంకర్ అతిధులు పాల్గొన్నారు.: **ముషీరాబాద్ మేజర్ న్యూస్**

# లక్ష్మీనారాయణ రెడ్డి కి “బిజినెస్ ఎక్సలెన్స్” అవార్డు

## • సామాన్య వ్యక్తిగా ఉండి • 100ల మందికి ఉపాధి కల్పించిన ..జిఎల్ఎన్ రెడ్డి



కూకట్ పల్లి మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ కడప జిల్లా వేముల మండలం కుప్పగుట్ట పల్లి గ్రామానికి చెందిన జి. లక్ష్మీనారాయణ రెడ్డి ( జి ఎల్ ఎన్ రెడ్డి ) బిజినెస్ ఎక్స్ లెన్స్ అవార్డును అందుకున్నారు. సేవా రంగంలో విశేష కృషి కి గాను “న్యూ ప్రీమియర్ టర్బో సర్వీసెస్ సంస్థ టర్బో సర్వీసెస్” కు ఎక్సలెంట్ అవార్డు ను అందించారు. రాజ్ న్యూస్ ఛానల్ ఆధ్వర్యంలో తెలంగాణ లో నిర్వహించిన బిజినెస్ ఎక్స్ లెన్స్ అవార్డును కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేతుల మీదుగా ఆ సంస్థ చైర్మన్ జి. లక్ష్మీనారాయణ రెడ్డి కి అందజేశారు. లక్ష్మి నారాయణ రెడ్డి మొదట్లో టర్బో సర్వీసెస్ లో 1400/- రూపాయల కు జీతంతో పనిచేశారు. అప్పటి నుంచి అంచలంచలుగా ఎదిగి 2017 వ సంవత్సరం లో సంస్థలో న్యూ ప్రీమియర్ టర్బో సర్వీసెస్ సంస్థను స్థాపించారు. కూకట్ పల్లి లో ని కెపిహెచ్బి కాలనీలో కేంద్రంగా పనిచేస్తున్న ఈ సంస్థ స్థాపించిన కొన్ని సంవత్సరాలకే అంచలంచలుగా ఎదిగింది. ఈ సంస్థలో 100 కు పైగా ఉద్యోగులు పనిచేస్తున్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయి సేవలు అందిస్తామని జి. లక్ష్మీనారాయణ రెడ్డి తెలిపారు.

# రోస్టర్ పాయింట్ విధానంతో ఎస్సీ మాల దాని అనుబంధ కులాలకు తీవ్ర నష్టం

## న్యాయం చేయాలని కోరుతూ ఎల్బీనగర్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో వినతిపత్రం అందించిన నాయకులు



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్: ఎస్.సి. మాల దాని అనుబంధ కులాలమైన మేము, ఎస్.సి.లలో మెరుగైన ప్రయోజనం పొందిన కులమంటూ జస్టిస్ షమీం అక్తర్ రిపోర్టు ప్రకారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్.సి. వర్గీకరణ చేపట్టి మమ్ముల్ని ఎస్. సి కేటగిరి-3లో 25 కులాలుగా పొందుపరిచిన విధానాన్ని జాతీయ మాల మహానాడు నాయకులు రెడ్డి మాల పెద్ది కృష్ణ తీవ్రంగా ఖండించారు. అట్టి విధానాన్ని బలపరుస్తున్న ప్రభుత్వ తీరును వ్యతిరేకిస్తూ సోమవారం ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి క్యాంప్ ఆఫీసులో వినతి పత్రం సమర్పించారు.వాస్తవానికి సుప్రీంకోర్టు గైడ్లెన్స్ ప్రకారం జనాభా లెక్కల ప్రకారం శాస్త్రీయంగా ఆధారాలతో వర్గీకరణ జరగాలి, ఇవేమి లేకుండా ఏకపక్షంగా వర్గీకరణ చేయడం జరిగింది. ఎస్.సి వర్గీకరణ ప్రకారం 3 గ్రూపులంగా ఎస్ ఎ గ్రూపుకు-15 కులాలు కేటాయించి 1% (ఒక శాతం) ఎస్.సి.2్నకు 18 కులాలు (మాదిగ 9. శాతం కేటాయించిఎస్.సి. గ్రూప్-3 (మాల)కు 26 కులాలు కేటాయించి 5% రిజర్వేషన్ కేటాయించినారు. ఈ అశాస్త్రీయమైన వర్గీకరణ వలన మాటలు తీవ్రంగా నష్టపోయారు. మూలిగే నక్క మీద తాటి పండు పడ్డ చందంగా ఏప్రిల్ 14న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి జీవో 99 ద్వారా ఎస్సీలలో రోస్టర్ విధాన ఉత్తర్వును జారీ చేశారు దాని ప్రకారం గతంలో రోస్టర్ పాయింట్ లో 16 ఉన్న మాలలు ప్రస్తుతం 22 మహిళా పాయింట్ కు మారడం అది అది కూడా మహిళ కావడంతో మాలలకు తీవ్రంగా ఇంజనీరింగ్ మెడికల్ పిహెచ్డి ఇతర సీట్లలో అన్యాయం జరుగుతున్నది. ఇటీవల జరిగిన కౌన్సిలింగ్ లలో కూడా అది కనబడింది. ప్రభుత్వ తీరుమూలిగే నక్క మీద తాటిపండు పటడినట్లు ఏప్రిల్- 14 న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జి.ఓ.నెం. 99 ద్వారా ఎస్.సి లలో రోస్టర్ విధాన తత్తర్వును జారీ చేశారు. దాని ప్రకారం గతంలో రోస్టర్ పాయింట్లో 16 ఉన్న మాలలు ప్రస్తుతం 22(మహిళ) మహిళ కావడంతో మాలలకు తీవ్రంగా ఇంజనీరింగ్, మెడికల్, పి.హెచ్.డి., ఇతర సీట్లలో అన్యాయంఅడుగుతున్నది. ఇట్టి విధానాన్ని బలపరిచే 92 జీవోను సవరించే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి గ్రూప్ 3 లోని ఎస్సీ మాల దాని అనుబంధ 26 కులాలకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో అనిమల్ శంకర్ శంకర్ బాబు , నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# కేర్ హాస్పిటల్స్‌లో 76 ఏళ్ల వృద్ధుడికి స్వదేశీ ‘టీర్’ శస్త్రచికిత్స విజయవంతం

## కేర్ హాస్పిటల్స్ గ్రూప్‌లో మొదటిసారి, హైదరాబాద్‌లో జరిగిన అరుదైన కేసులలో ఒకటిగా నిలిచింది



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: దక్షిణ భారతదేశంలో అత్యాధునిక గుండె చికిత్సలో అగ్రగామిగా పేరొందిన కేర్ హాస్పిటల్స్, బంజారా హిల్స్ మరో మైలురాయిని చేరుకుంది. 76 ఏళ్ల రోగి రంగారావు (పేరు మార్చబడింది) పై స్వదేశీ మైక్లిప్ (మెరిల్) పరికరంతో ట్రాన్స్‌కాథెటర్ ఎడ్జ్-టు-ఎడ్జ్ రిపేర్ (టీఈఆర్) విధానాన్ని విజయవంతంగా పూర్తి చేసింది. ఇది కేర్ హాస్పిటల్స్ గ్రూప్‌లో తొలి కేసు. అలాగే హైదరాబాద్‌లో కూడా అరుదైన విజయవంతమైన టీఈఆర్ కేసులలో ఇది ఒకటి. ఈ విజయంతో కేర్ హాస్పిటల్స్ క్లినికల్ ఆవిష్కరణలు,విశిష్టత పట్ల ఉన్న తన కట్టుబాటు ను మరోసారి రుజువు చేసింది. అధిక ప్రమాదంలో ఉన్న వృద్ధ రోగి మిస్టర్ రంగారావుకి చాలా పొడవైన, క్లిష్టమైన వైద్య చరిత్ర ఉంది. ఆయన డయాబెటిస్, బీపీ, ఊపిరి తిత్తుల వ్యాధి (సిఓపిడి), మూత్రపిండాల సమస్య, ప్రోస్టేట్ పెద్దవడం, గుండె రిదమ్ లోపం (ఎట్రియల్ ఫైబ్రిలేషన్) తో ఇబ్బందులు పడుతు న్నారు. 1998లో ఆయన గుండెకు బేర్ మెటల్ స్టెంట్ వేశారు. 2023లో ఆయన కుడి కరోనరీ ఆర్టరీ పూర్తిగా మూసుకుపోయింది. దీనికి పిసిఐ ద్వారా విజయవంతంగా చికిత్స అందించారు. 2025 ఆరంభంలో రంగారావు మళ్లీ తీవ్రమైన గుండెపోటుతో బాధపడ్డారు. ఆ సమయంలో ఆబ్ట్యూస్ మార్జినల్ ఆర్టరీకి స్టెంట్ అవసరమైంది. గుండె పనితీరు తగ్గిపోవడం (ఎజెక్షన్ ఫ్రాక్షన్ 35%)తో పాటు, తీవ్రమైన మిట్రల్ వాల్వ్ లీకేజ్ కూడా ఉన్నట్లు తేలింది. అనేకసార్లు ఆసుపత్రిలో చేరినా, ఆయన ఆరోగ్యం క్రమంగా క్షీణించింది. శస్త్రచికిత్సలో మిట్రల్ వాల్వ్ భర్తీ చేయడం ఒక్కటే మార్గమని తెలిసినా, ఆయన బలహీనత, ఇతర అనారోగ్య సమస్యల కారణంగా అది చాలా ప్రమాదకరమని వైద్యులు భావించారు. కేర్ హాస్పిటల్స్‌లో క్లినికల్ డైరెక్టర్, కార్డియాలజీ హెడ్ డాక్టర్ వి. సూర్య ప్రకాశరావు నేతృత్వంలో వైద్య బృందం, స్వదేశీ మైక్లిప్ (మెరిల్) సాంకేతికతతో శస్త్రచికిత్స అవసరం లేకుండా ట్రాన్స్‌కాథెటర్ ఎడ్జ్-టు-ఎడ్జ్ రిపేర్ (టీఈఆర్) విధానం విజయవంతంగా నిర్వహించింది. ఎకోకార్డియోగ్రాఫీ మార్గదర్శకత్వం లో మిట్రల్ వాల్వ్‌ను స్థిరంగా ఉంచేందుకు రెండు క్లిప్‌లను సక్రమంగా అమర్చారు. దీంతో మిట్రల్ రెగర్జిటేషన్ సమస్య గణనీయంగా తగ్గింది. ఈ ప్రక్రియ తర్వాతే, రంగారావు మరుసటి రోజే చికిత్స పొందారు. అప్పటి నుంచి ఆయన ఆరోగ్యంలో, లక్షణాల్లో స్పష్టమైన మెరుగుదల కనిపించడంతో పాటు జీవన నాణ్యత కూడా గణనీయంగా పెరిగింది. ఈ రోగి పరిస్థితి చాలా క్లిష్టంగా ఉంది, శస్త్రచికిత్స కూడా సాధ్యం కాదు. ఇలాంటి సందర్భంలో మేము ట్రాన్స్‌కాథెటర్ ఎడ్జ్-టు-ఎడ్జ్ రిపేర్ (టీఈఆర్) కోసం స్వదేశీ మైక్లిప్ (మెరిల్) టెక్నాలజీని ఉపయోగించాం. దీని ద్వారా రోగికి తక్కువ ఇన్వాసివ్ పద్ధతిలో, ప్రాణాలను కాపాడే పరిష్కారం ఇచ్చి, అతని జీవన నాణ్యతను మెరుగుపరచగలిగాం. ఈ విజయవంతమైన కేసు కేర్ హాస్పిటల్స్‌కే కాదు, దేశవ్యాప్తంగా గుండె చికిత్సలో కూడా ఒక మైలురాయిగా నిలిచిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేర్ హాస్పిటల్స్ జోనల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ బిజు నాయర్ ఉన్నారు.

# మిలాద్ ఉన్ నబి వారోత్సవాల్లో అంజన్ కుమార్ యాదవ్

## - మతసామరస్యానికి ప్రతీకగా జూబ్లీహిల్స్ ప్రజలు



ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్.. జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలో జరుగుతున్న ప్రతీ పండుగ వేడుకలు మతసామరస్యానికి ప్రతీకగా నిలువడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎంపి అంజన్ కుమార్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. ముస్లీం కుటుంబాలు అత్యంత భక్తి శ్రద్దలతో జరుపుకునే మిలాద్ ఉన్ నబి వారోత్సవాల్లో భాగంగా ఫాతిమా నగర్ సంక్షేమ సంఘం అధ్యక్ష్యులు ఆఫీస్ ఖాన్ ఆద్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన విందు భోజనానికి అంజన్ కుమార్ యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త జన్మదినమును పురస్కరించుకొని ప్రపంచ వ్యాప్తంగా ముస్లీం సోదరులు మిలాద్ ఉన్ నబి పేరుతో వేడకలను ఘనంగా నిర్వహించడంతో పాటు ఈ వేడకల్లో కులమతాలకతీతంగా హిందు, మస్లీంలు సోదర భావంతో పాలుపంచుకుంటు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముస్లీం మత పెద్దలు సయ్యద్ నజీర్, షఫి, ఖాజా పాష , కాంగ్రేస్ పార్టీ నేతలు మోసిన్ ఖురేషి , ఎర్రకృష్ణ కుమార్, బాలరాజు, రాజశేఖర్, రజినీకాంత్, శ్రీనివాస్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీరు కలుషితం కాకుండా నూతనపైప్ లైన్ నిర్మాణ పనులు

### -కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి




కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :చంపాపేట్ డివిజన్ పరిధిలోని పద్మా నగర్ కాలనీలో డ్రైనేజీ పైపులైన్ త్రాగునీటి పైపులైన్ ఒక దగ్గర ఉండటం వల్ల త్రాగునీటి నీరు అవుతుందని 185 మీటర్ల పొడవున నూతనంగా పైప్ లైన్ పనులను చేపడుతున్నట్లు కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి తెలిపారు. అట్టి పనులను సోమవారం కాలనీవాసులు, జలమండలి అధికారులతో కలిసి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ కాలనీలో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తెచ్చిన వెంటనే పరిష్కరి స్తున్నట్లు తెలిపారు. గతంలో భారీ వర్షాలు వస్తే పద్మ నగర్, ఉదయ నగర్, మల్ రెడ్డి రంగారెడ్డి నగర్ తో పాటు ఇతర ప్రాంతాల్లో భారీగా నీరు నిలిచేదని, ఇప్పుడు ఆ పరిస్థితి లేకుండా ఎస్.ఎన్.డి.పి నిధుల ద్వారా పనులు చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పద్మనగర్ కాలనీ అధ్యక్షులు జయవర్ధన్ రెడ్డి, కాలనీ సభ్యులు సుధాకర్ రెడ్డి, వీర రెడ్డి, రామకృష్ణ, హరి రావు, రఘుమ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు సుంకరి రమేష్ గౌడ్, లింగాల దశరథ గౌడ్, శ్రీధర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



గణపతి నవరాత్రుల వేడుకల్లో భాగంగా చంపాపేట డివిజన్ మాధవ నగర్ కాలనీ లోని వారధి యూత్ అసోసియేషన్ వారి యొక్క లంబోదరుడి లడ్డు వేలం కార్యక్రమంలో 81,116 రూపాయలకు లడ్డును వెంకటేష్ దక్కించుకున్నారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు కుటుంబసభ్యులకు లడ్డు అందజేసి వారిని సన్మానించారు.

**కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్....**

# బీసీ కులగణన చేపట్టి కాంగ్రెస్ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచింది...

## టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం బీసీ కులగణన చేపట్టి తెలంగాణ ప్రజా ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచిందనీ టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పేర్కొన్నారు. గాంధీభవన్ టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగిన టిపిసిసి విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క, రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ఎమ్మెల్యేలు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిసి డిక్లరేషన్ లోని అంశాలను ప్రభుత్వ అమలు చేస్తుండడం, టిపిసిసి చీఫ్ గా మహేష్ కుమార్ గౌడ్ ఏడాది కాలం పూర్తయిన నేపథ్యంలో ఈ నెల 15న కామారెడ్డిలో టిపిసిసి ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ ఏర్పాట్లు జన సమీకరణపై చర్చించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ ప్రకటించిన మేరకు బీసీలకు 42% రిజర్వేషన్ల అమలుపై సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. రిజర్వేషన్ల అమలుపై అసెంబ్లీలో బిల్లు రూపొందించి పంపించినప్పటికీ ఆ బిల్లును ఆమోదించకుండా బిజెపి అడ్డుకోవాలని చూస్తుందన్నారు. వారి కపట నీతిని ప్రజల ముందు ఎండగడుతామన్నారు. అనంతరం ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ పీసీసీ బాధ్యతలు స్వీకరించి ఒక సంవత్సరం విజయవంతంగా పూర్తిచేసుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. మహేష్ కుమార్ గౌడ్ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా కృషి చేస్తున్నారు. వారి నాయకత్వంలో తెలంగాణ కాంగ్రెస్ బలంగా ముందుకు సాగుతుందనే నమ్మకం ఉంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్ లు, పీసీసీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, అధికార ప్రతినిధులు, ఉమ్మడి జిల్లాల ఇన్చార్జులు, అనుబంధ సంఘాల చైర్మన్లు, డిసిసి అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# లయన్. డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డికి అవార్డు ప్రదానం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్: విద్య, పర్యావరణ పరిరక్షణ, సామాజిక సేవ రంగాలలో విశేషమైన కృషి చేసి, ప్రజల్లో చైతన్యాన్ని కలిగిస్తున్న ప్రముఖ విద్యావేత్త, పర్యావరణవేత్త లయన్. డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి గారిని ఉత్తమ పర్యావరణవేత్త అవార్డు %-% 2025 కు ఎంపిక చేసినట్లు తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ నేడు తెలిపారు. గత 25 సంవత్సరాలుగా పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణ, ఓజోన్ పొర పరిరక్షణ వంటి రంగాలలో దేశవ్యాప్తంగా ప్రజలను, ముఖ్యంగా స్కూల్ విద్యార్థులు, యువతను చైతన్య పరుస్తూ, పాఠశాలలు, కళాశాలల్లో సదస్సులు, అవగాహన ర్యాలీలు, శిబిరాలు, ప్రచార కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్నారు. మాజీ గ్రీన్ అంబాసిడర్ ఆఫ్ తెలంగాణగా, జాతీయ పర్యావరణ పరిరక్షణ మరియు అభివృద్ధి సలహాదారుగా, లోటస్ ల్యాప్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల చైర్మన్‌గా ఆయన సమాజానికి సేవలు అందిస్తున్నారు. ఆయన సేవలను గుర్తించి, ఈ ఏడాది తెలంగాణ రాష్ట్రం నుంచి ఒక్కరికే ఇచ్చే ప్రతిష్టాత్మకమైన ఉత్తమ పర్యావరణవేత్త అవార్డును ఈ నెల16 న అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం సందర్భంగా శాలువా, జ్ఞాపిక, పూలమాల, ప్రశంసా పత్రంతో ఘనంగా అందజేస్తామని ఫోరం వెల్లడించింది.

# వికలాంగులకు పెన్షన్లు పెంచి వెంటనే ఇవ్వాలి

## వీహెచ్ పీ జిల్లా అధ్యక్షుడు ఎన్.వినయ్

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: వికలాంగులకు పెన్షన్లు పెంచి వెంటనే ఇవ్వాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి(వీహెచ్ పీ) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు ఎన్.వినయ్ కోరారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షు డు మందకృష్ణ ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట వికలాంగులు, ఎమ్మార్పీఎస్ నాయకులు కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వినయ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు పెన్షన్లు రూ.4000 నుండి రూ6000 వేలకు, వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు బీడీ కార్మికులు చేనేత కార్మికులకు పెన్షన్లు రూ.2000 నుండి రూ.4000 వేలకు ఇస్తామని చెప్పిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామీని నిలపెట్టు కోవడంలో ప్రభుత్వం విఫలమైందని విమ ర్శించారు. అదే విధంగా కొత్తగా పెన్షన్స్ కోసం దరఖాస్తు చేసుకొని 5, 6 సం.లు గడు స్తున్నా ఇప్పటి వరకు మంజూరు చేయలేదన్నారు. పెంచిన పెన్షన్లు వెంటనే ఇవ్వాలని, పెండింగ్లో ఉన్న పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలని కోరారు. అదే విధంగా వికలాంగులకు 5 శాతం జి ఓ ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని, వికలాంగులకు పంచా యితీ నుండి పార్లమెంట్ వరకు రిజర్వేషన్స్ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అంతకు ముందు ఎంఆర్ పిఎస్,



జలమం డలి నాయకులు ఎన్.వై.అశోక్, బచ్చలి కూర స్వామి, సురేష్ పాటలతో ధర్నాకు మరింత ఊపు తెచ్చారు. ధర్నా అనంతరం జిల్లా అధికారి ఏ.ఓ. రామ్మోహన్ ను కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ పి ఎస్ జాతీయ నాయకులు, మేడ్చల్ మల్కా జిగిరి జిల్లా ఇన్చార్జి తిప్పారపు.లక్ష్మణ్ మాది గ, ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షుడు కేశపాగ రామచందర్ మాదిగ, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎంఆర్ పిఎస్ అధ్యక్షులు పంగ,టీడిపి సీనియర్ నాయకులు బత్తిని.నర్సింహా గౌడ్ తన మద్దతు ప్రకటించారు. ప్రణయ్ మాదిగ, పరమేష్, పరుశురామ్, శివకుమార్, బాల నరసింహ, రామకృష్ణ, అంజి, శేఖర్, కృష్ణ, రసమల.యాదగిరి, వీహెచ్ పిఎస్ నాయకు లు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఇన్ ఛార్జ్ నర్సింహ, వై.రాము, లక్ష్మీ, షబానా, రజిత, గోపమ్మ, జ్యోతి, అల్లజీ వెంకటస్వామి, శైలు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# 2030 నాటికి పెరగనున్న అధిక వయస్కులు

- వృద్ధుల్లో పెరుగుతున్న సమస్యలు
- రోగి కోలుకోవడంలో ఫిజియోథెరపీ కీలకం
- కిమ్స్ హాస్పిటల్‌లో ఘనంగా ఫిజియోథెరపీ దినోత్సవం



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: భవిష్యత్తుల్లో అధిక వయసు గల వారి సంఖ్య అధికమవుతుందన్నారు కిమ్స్ రీహాబిలిటేష్ సెంటర్ డైరెక్టర్ డా. సుధీంద్ర పూటూరి. అంతర్జాతీయ ఫిజియోథెరపీ దినోత్సవాన్ని పురస్కరించుకొని కిమ్స్ హాస్పిటల్స్ లో ఫిజియోథెరపీ అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2030 నాటికి ప్రపంచంలో 60 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు కలిగిన వారు సుమారు 1.4 బిలియన్ మందిగా ఉంటారని, 2050 నాటికి ఇది 2.1 బిలియన్ కు పెరిగే అవకాశముందని పేర్కొన్నారు. ఎక్కువ మంది ఎక్కువ కాలం జీవించే పరిస్థితిలో, వృద్ధులలో చలనం, బలం, శ్రేయస్సు కలిగించేందుకు ఫిజియోథెరపీ వంటి మద్దతు వ్యవస్థలు ఎంతో అవసరమన్నారు. 2025 సంవత్సరంలో "ఆరోగ్యంగా వృద్ధాప్యంలోకి ప్రవేశించడం"అనే అంశంపై దృష్టి పెట్టడం జరిగింది. ఇందులో ముఖ్యంగా బలహీనత మరియు పడిపోవడం నివారించడం పై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది ఫిజియోథెరపిస్టులు మరియు ఫిజియోథెరపీ, ఆరోగ్య సాహాయ్య విభాగాల విద్యార్థులు హాజరయ్యారు. కిమ్స్ హాస్పిటల్స్ వైద్య విద్య డైరెక్టర్లు డాక్టర్ మణిమాలారావు, డాక్టర్ రాజగోపాల్ (ఇద్దరూ 80 సంవత్సరాలు దాటి ఉన్న వారు) పాల్గొని "వృద్ధాప్యం అనేది సహజమైన ప్రక్రియ. కానీ, మనం ఎలా వృద్ధాప్యంలోకి వెళ్తామన్నది, ఆరోగ్యం ,స్వతంత్ర జీవితం, జీవన నాణ్యతపై పెద్ద ప్రభావం చూపుతుంది" అని తెలిపారు. వయస్సు పెరిగినా ఫిజియోథెరపీకి బలం, సమతుల్యత ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, జీవితాన్ని సంపూర్ణంగా జీవించేందుకు తోడ్పడుతుందని వివరించారు.

# వేలంపాటలో గణపతి లడ్డును కొనుగోలు చేసి మత సమ రస్యతను పెంపొందించిన అబ్దుల్ ఫయుమ్!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్: గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణపతి వద్ద పెట్టిన లడ్డును మైనార్టీ వర్గానికి చెందిన ఒక వ్యక్తి వేలంపాటలో కొనుగోలు చేసి మతసామరస్యతను పెంపొందించారు. విరాళాలు ఇలా ఉన్నాయి ముషీరాబాద్ లో వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భారీ గణపతి లడ్డును లక్ష ఒక వెయ్యి రూపాయలకు వేలం పాటలో రాంనగర్ కు చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి, తెలంగాణ ఉద్యమకారుడు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అబ్దుల్ ఫయుం కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ గణేష్ నిమజ్జనం ఉత్సవాలకు ఎంతో ప్రాముఖ్యత ఉందని చెప్పారు. తాను మైనార్టీ అయినప్పటికీ కూడా గణపతి అంటే ఎంత ఇష్టంగా అని, గణపతిని బలంగా నమ్ముతానని చెప్పారు. చిన్నప్పటినుంచి గణేష్ ఉత్సవాల్లో స్నేహితులతో కలిసి పాల్గొనే వాడిని చెప్పారు. గణేష్ ఉత్సవాల ప్రతిష్టను మరింత పెంచే అందుకు తాను గణపతి లడ్డును కొనుగోలు చేయడం జరిగిందని చెప్పారు. ఈ లడ్డును తమ బంధుమిత్రులందరికీ పంపిస్తానని చెప్పారు. గణపతి లడ్డు కొనుగోలు చేసిన అబ్దుల్ ఫయిం ను వివేకానంద యూత్ అసోసియేషన్ సభ్యులతోపాటు గణేష్ ఉత్సవ సమితి సభ్యులు సోమవారం ఆయనను సన్మానించి అభినందించారు.

# భరత్ నగర్ దవాఖానాలో ఏఐ టెక్నాలజీతో టీబీ స్క్రీనింగ్ పరీక్షలు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : ప్రధాన మంత్రి టీబీ ముక్తి భారత్ అభినయ్ కార్యక్రమంలో భాగంగా సోమవారం మౌలాలి డివిజన్ పరిధిలోని భరత్ నగర్ లోని బస్తి దవాఖాన లో ఏఐ టెక్నాలజీతో ఎక్స్ రే యంత్రం సహా యంతో 103 మందికి పరీక్షలు నిర్వహించా రు. ఇందులో 10 మంది టిబి అనుమానితు లను గుర్తించి, వారికి టీబి పరీక్షలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా టీబీ నిర్మూలన , తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలపై స్థానికు లకు అవగాహన కల్పించారు. ఈ శిబిరంలో డాక్టర్ అరుణ్ కుమార్, సీహెచ్ ఓ రాము,పీహెచ్ ఎన్ జానకి, ఏఎన్ ఎం శైలజ, పవిత్ర, ఆశావర్కర్లు హేమలత,టీబీ సూపర్ వైజర్ బి.రామోజీ పాల్గొన్నారు.





కూకట్ పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాని (సర్వేశ్వరరావు) జన్మదినం సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గ కో ఆర్డినేటర్ సతీష్అరోరా కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్య క్రమంలో పవన్ కుమార్, పులి మురళి, రాజశేఖర్ రెడ్డి, శరత్ కుమార్, రాధే శ్యామ్, అనిల్, సత్య ప్రకాష్ , నాగేశ్వరావు, లక్ష్మణ్, పాతూరీ గోపి, చిక్కం వంశీ, ప్రకాష్ చౌదరి,రాజేష్ రాయ్, సాయి శ్రీనివాస్,ప్రభాకర్, దినేష్, మోజాెస్, రావెల్, సురేష్ రెడ్డి సురేష్ వర్మ , జ్యూస్ శ్రీను, దేవరాజ్.పాల్గొన్నారు.

# అల్జీమర్స్ మాసం సందర్భంగా అవగాహనకు పిలుపు



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ప్రతి సెప్టెంబర్ నెల జరిగే వరల్డ్ అల్జీమర్స్ నెల సందర్భంగా వృద్ధాప్యంతో వచ్చే మతిమరుపు వ్యాధులపై ఆలోచించేందుకు, సమాజం మొత్తం కలసికట్టుగా ముందుకు రావాల్సిన అవసరం ఉందని డాక్టర్ దర్శితా వరిగొండ కన్సల్టెంట్ జిరియాట్రిషన్ అపోలో హాస్పిటల్స్ జూబిలీహిల్స్ తెలిపారు. ఈ వ్యాధి మొదట ఇది చిన్నచిన్న మతి మరుపు లోతో మొదలుతుంది తల్లిదండ్రులు అడిగిన ప్రశ్న మళ్లీ మళ్లీ అడగడం, తాతయ్యలు సులభమైన ఖర్చులు కూడా గణించడంలో ఇబ్బంది పడటం, వంటకాలు బాగా చేసే అమ్మమ్మ ఒక్కసారిగా ప్రియమైన వంటకం కూడా మర్చిపోవడం ఇవన్నీ సాధారణ వయసు ప్రభావమని నిర్లక్ష్యం చేయకూడదు. ఇవే డిమెన్షియా మొదటి సంకేతాలు కావచ్చు అని అపోలో ఆసుపత్రి, జూబ్లీహిల్స్ జిరియాట్రిషన్అ డాక్టర్ దర్శితా వరిగొండ తెలిపారు.కేవలం జ్ఞాపకశక్తి కాదు: అల్జీమర్స్ వ్యాధి కేవలం మతిమరుపుతో మాత్రమే పరిమితం కాదు. ఆలోచన, మాటతీరు, ప్రణాళిక, భావోద్వేగాలు, ప్రవర్తన అన్నింటిపైనా ఇది ప్రభావం చూపుతుంది. కొందరు ఇష్టమైన హాబీలను వదిలేయగా, మరికొందరు సాధారణ పనులపైనే ఆందోళన, నిరుత్సాహానికి లోనవుతారు. ఈ సంకేతాలను తొందరగా గుర్తిస్తే, చికిత్సా అవకాశాలు మెరుగ్గా ఉంటాయని వైద్యులు చెబుతున్నారు. డిమెన్షియా చికిత్స ఒకే వైద్యుడి పనికాదు. న్యూరాలజిస్టులు నిర్ధారణ చేస్తే, సైకాలజిస్టులు థెరపిస్టులు అంచనాలు వేస్తారు. జిరియాట్రిషన్ ఆరోగ్య సమస్యలు చూసుకుంటే, నర్సులు సోషల్ వర్కర్లు కుటుంబాలకు తోడ్పడతారు. ఈ బృందపూర్వక విధానం వల్ల రోగులు, సంరక్షకుల వైద్య, భావోద్వేగ, ఆచరణాత్మక అవసరాలు తీరుతాయని నిపుణులు సూచిస్తున్నారు. అల్జీమర్స్ ఒక మెదడు సంబంధిత జ్ఞాపకశక్తి సమస్య దీని కోసం పూర్తిగా నయం చేసే చికిత్స ఇప్పటివరకు లేదు. కానీ సరైన వైద్యం, మందులు, జీవనశైలి మార్పులు ద్వారా రోగుల జీవన నాణ్యతను మెరుగుపరచవచ్చు. మందులతో పాటు కౌన్సెలింగ్, మెదడు వ్యాయామాలు, పజిల్స్, జ్ఞాపకశక్తి ఆటలు వంటి కాగ్నిటివ్ థెరపీ, అలాగే నడక, యోగా వంటి శారీరక వ్యాయామాలు రోగికి ఉపయోగపడతాయి. ఆహారంలో డ్రైఫ్రూట్స్, ఆకుకూరలు, చేపలు, పండ్లు తీసుకోవడం మెదడుకు మేలు చేస్తుంది. మద్యం, ధూమపానం తగ్గించడం, నియమిత నిద్రపాటు పాటించడం కూడా చాలా అవసరం. రోగిని కుటుంబ సభ్యులు సహనంతో చూసుకోవాలి, రోజువారీ పనులను సులభతరం చేసే విధానాలను పాటించాలి. కొత్త విషయాలను మెల్లగా నేర్పించడం, మానసికంగా ప్రోత్సహించడం రోగి జీవనశైలిని సులభతరం చేస్తుంది. ఈ విధంగా పూర్తిగా నయం చేయలేక పోయినా, సరైన వైద్యం, ఆహారం, వ్యాయామం, కుటుంబ మద్దతుతో అల్జీమర్స్ ప్రభావాన్ని తగ్గించి జీవన నాణ్యతను మెరుగుపరచవచ్చని అపోలో ఆసుపత్రి, జూబ్లీహిల్స్ జిరియాట్రిషన్అ డాక్టర్ దర్శితా వరిగొండ తెలిపారు.

# పనులను పరిశీలించిన కార్పొరేటర్



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని మనసురాబాద్ డివిజన్ నాగమయ్య కాలనీలో చేపట్టిన టన్నెలింగ్ పనులపై స్థానికులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారని జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన ఆయా పనులను పరిశీలించారు. కాలనీ మీదుగా తన్నెలింగ్ జరపడం వల్ల భవిష్యత్తులో ఇండ్లకు, రోడ్లకు, నీటి లైన్లకు, డ్రైనేజీ వ్యవస్థకు ఇబ్బందులు కలుగుతాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు ఆయన చెప్పారు. వారి అభిప్రాయం మేరకే ఆయా పనులు కేఎల్ఎం ప్రాంతం నుంచి నేరుగా మనసురాబాద్ పెద్ద చెరువు బాక్స్ నాలాగే తెలిపే విధంగా అధికారులను కోరినట్లు కార్పొరేటర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్, యాదయ్య, సుధా, సుజాత, శ్రీరాములు, బాలరాజ్ గౌడ్, ఆంజనేయులు, వెంకటయ్య గౌడ్, వెంకటాచారి, లచ్చిరెడ్డి, గోవర్ధన్, ముక్రం భాయ్, కాసిం తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లు, డ్రైనేజీ మరమ్మతులు చేయకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తాం : సీపీఐ





మల్కాజిగిరి,మేజర్ న్యూస్:మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని పలు కాలనీలలో పాడై పోయినరోడ్లు, డ్రైనేజీ మరమ్మత్తులు చేయా లని, లేని పక్షంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడ తా మని మల్కాజిగిరి సీపీఐ నాయకులు హెచ్చరించారు. సోమ వారం మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మల్కాజిగిరి సర్కిల్ ఉప కమిషనర్ జకియా సుల్తానాను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు మాట్లా డుతూ, ఇటీవల కురిసిన భారీ వర్షాల కార ణంగా మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని వివిధ కాలనీలు, బస్తీలలో రోడ్లు బాగా దెబ్బతిని పాడై పోయాయని తెలిపారు. వినాయక్ నగర్ డివిజన్లోని దీన్ దయాల్ నగర్, టెలి కాంకాలనీ, రేణుకానగర్, మధురానగర్, కాక తీయనగర్, నేరేడ్ మెట్, మౌలాలి, గౌతం నగర్ డివిజన్ లలోని ప్రధాన, అంతర్గత వీధుల్లో సైతం రోడ్లు పెద్ద పెద్ద గుంతలు పడ టంతో ప్రజలకు ముఖ్యంగా వాహనదారుల కు తీవ్ర ఇబ్బందికరంగా మారాయన్నారు. ద్విచక్ర వాహనాలపై వెళుతున్న ప్రజలు కింద పడి కాళ్లు, చేతులు విరిగిన సంఘటనలు అనేకం ఉన్నాయని తెలిపారు. ఆయా మార్గా ల్లో ప్రయాణం నరక ప్రాయంగా మారిందని, ప్రజల సౌకర్యార్థం త్వరతగతిన రోడ్డు,అలాగే డ్రైనేజీ మురికి కాలువలు పూడికతీత చేప ట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు సిహెచ్ దశరథ్, మల్కాజి గిరి మండల కార్యదర్శి టి.యాదయ్యగౌడ్ సహాయ కార్యదర్శిలు కాసర్ల నాగరాజు, కె.అ శోక్, నాయకులు బి.యాదగిరి, పి.సత్యనా రాయణ, ఎం.లింగం, ఏ.బాబు, బి.నరేంద్ర చారి, డి.జంగయ్య, ఏ.సదానంద్, కె.కుమార్ తదితరులు పాల్గొన్నారు

# ఉత్తమ ఉపాధ్యాయునికి అరుదైన సత్కారం



కూకట్ పల్లి మేజర్ న్యూస్. ప్రతిష్టాత్మక జవహర్లాల్ నెహ్రు సాంకేతిక విశ్వవిద్యాలయం ప్రిన్సిపాల్ జి వి. నరసింహారెడ్డి కి సివిల్ ఇంజనీరింగ్ విభాగం లో ఎన్నో విప్లవాత్మక మార్పులతో నూతన పరిశోధనలతో విద్యార్థులను నిబద్ధత నిర్విరామ కృషి చేశారు. ఎందరినో ప్రతిభవంతులుగా తీర్చిదిద్ది ప్రిన్సిపాల్ గా విప్లవాత్మక మార్పులతో మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా విద్యార్థులను ప్రణాళిక బద్దంగా తీర్చిదిద్దారు.అదేవిధంగా సహచరులకు ఉత్తమ పరిజ్ఞానం పంచుతూ పోటీ యుగంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్ అందుకున్న ప్రిన్సిపాల్ ని ఆకాంక్ష ఫౌండేషన్ అధ్యక్షుడు సి హెచ్ వి రామారావు అభినందిస్తూ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహిం చాలని ఆకాంక్షించారు.

# బ్యాంక్ ఆఫ్ ఇండియా వినియోగదారులకు మెరుగైన సేవలు

● రవీంద్రభారతిలో బ్యాంక్ ఆఫ్ ఇండియా 120వ వార్షికోత్సవ వేడుకలు ● ఆకట్టుకున్న ఉద్యోగుల సాంస్కృతిక ప్రదర్శనలు





రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 8: బ్యాంక్ ఆఫ్ ఇండియా తన విస్తృత నెట్వర్క్ ద్వారా దేశవ్యాప్తంగా వినియోగదారులకు మరిన్ని మెరుగైన సేవలు అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని బ్యాంక్ ఆఫ్ ఇండియా సౌత్ ఇండియా జనరల్ మేనేజర్ శ్రీవాత్సవ , ఆల్ ఇండియా బ్యాంక్ ఆఫ్ ఇండియా అసోసియేషన్ ప్రెసిడెంట్ జి. నాగేశ్వర్ అన్నారు. బ్యాంక్ ఆఫ్ ఇండియా 120వ వార్షికోత్సవ వేడుకలు రవీంద్రభారతిలో నిర్వహించారు. కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా శ్రీవాత్సవ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వార్షికోత్సవ వేడుకలను జరుపుకోవడమే కాదని 12 దశాబ్దా లుగా విశ్వాసం, సేవలు దేశ నిర్మాణంలో గొప్ప వారసత్వాన్ని గౌరవిం చడమని పేర్కొన్నారు. ఉద్యోగుల అంకితభావం, సహకారంతో బ్యాంక్ గర్వించదగిన ప్రయాణాన్ని రూపొందించారని తెలిపారు. బ్యాంక్ ఆఫ్ ఇండియా కేవలం ఆర్థిక వృద్ధి ద్వారానే కాకుండా సామాజిక కట్టుబాట్లను నెరవేర్చడం ద్వారా కూడా సంపన్న భారతదేశం దృక్పథానికి కట్టుబడి ఉన్న సంస్థగా గుర్తింపు పొందడం సంతోషదాయాకమన్నారు. బ్యాంకు పురోగతిలో ఉద్యోగులు సహాయ, సహకారాలు అందించాలని కోరారు. బ్యాంక్ సిబ్బంది, కళాకారులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

# బిజెపి రాష్ట్ర కార్యదర్శిగా ఓ శ్రీనివాసరెడ్డి నియామకం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా అంబర్పేట నియోజకవర్గంకు చెందిన ఓ శ్రీనివాస్ రెడ్డి నియమితులయ్యారు. ఆయన నియమాకాన్ని పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ %చీ% రామచంద్రరావు సోమవారం ప్రకటించారు. శ్రీనివాస్ రెడ్డి గతంలో బిజెపి రాష్ట్ర సాహకోశాధికారిగా పని చేశారు. ఈ సందర్భంగా ఆయన డిడి కాలనీ లోని తమ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ పార్టీ పటిష్టత కోసం అంకితభవంతో అందిస్తున్న సేవలను పార్టీ అధిష్టానం గుర్తించి సహా కోశాధికారి నుంచి రాష్ట్ర కార్యదర్శిగా పదోన్నతి కల్పించిన పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. పార్టీ తనపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాబోయే ఎన్నికల్లో పార్టీ అధికారంలోకి రావడం కోసం తనవంతు కృషి చేస్తానని చెప్పారు. ఈ పదవి ఇచ్చినందుకు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్ర రావుకు, ఇందుకు సహకరించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే లక్ష్మణ్ లకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు

# నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదల సంక్షేమం కోసం కృషి చేస్తోంది..

## కాంతారావు, వడ్డేపల్లి రాజేశ్వరరావు

## కూకట్ పల్లిలో వినోద్ కుమార్ ఆధ్వర్యంలో మోది ఫ్లెక్సీకి పాలాభిషేకం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని సులభతరం చేస్తూ, పేద, రైతు, మధ్యతరగతి ప్రజలకు ఊరట కలిగించే నిర్ణయాలు తీసుకున్న సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ కి ధన్యవాదాలు తెలుపుతూ భారతీయ జనతా పార్టీ బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు వినోద్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో మోది ఫ్లెక్సీకి పాలాభిషేకం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి నియోజకవర్గం బిజెపి ఇంచార్జీ మాధవరం కాంతారావు , తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు హాజరైయ్యారు. ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదల సంక్షేమమే ధ్యేయంగా తీసుకుని ముందుకెళ్తోంది అని అన్నారు. తాజాగా జీఎస్టీ తగ్గింపు నిర్ణయం వల్ల ప్రతీ పేద, మధ్యతరగతి కుటుంబానికి నేరుగా లాభం చేకూరబోతోందన్నారు... కాంగ్రెస్ పాలనలో పెరిగిన ధరలు, పెరిగిన పన్నుల భారం వల్ల ఇబ్బందులు పడుతున్న సామాన్య ప్రజలకు మోదీ జీఎస్టీ సంస్కరణలు ఊరట కలిగిస్తున్నాయి. ఇది కేవలం ఆర్థిక ఉపశమనం మాత్రమే కాదు, పేదల అభ్యున్నతి పట్ల మోదీ ప్రభుత్వ నిబద్ధతకు నిలువుటద్దం లాంటిదని అన్నారు...దసరా %-% బతుకమ్మ పండుగకు ముందే పేదలకు మోదీ గిఫ్ట్. పండుగలో పేద కుటుంబాలు కూడా సంతోషంగా కొనుగోలు చేయగలిగేలా, నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదల సంక్షేమం కోసం కృషి చేస్తోందని కొనియాడారు...ఇంటి అవసరమైన నూనె, పేస్టు, సబ్బు, షాంపూ, బేబీ డైపర్స్, ఇలా అన్నీ 18% నుంచి కేవలం 5%కి తగ్గించిందని, రోజువారీ అవసరాలపై భారీ ఉపశమనం లభించిందని హర్షం వ్యక్తం చేసారు... తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పూర్తిగా ఆగిపోయిందని, పెట్టుబడులు రావడం లేదని, పరిశ్రమలు కుదేలవుతున్నాయన్నారు... కానీ మోది సుపరిపాలనకు దేశంలోని ప్రతి ఒక్కరు కూడా సంతోషం వ్యక్తపరుస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సూర్యప్రకాష్ రావు, జిల్లా కో కన్వీనర్ పద్మయ్య , కార్పొరేటర్ మహేందర్, అసెంబ్లీ కన్వినర్ శ్రీకరావు,తిరుపతి రెడ్డి,ఆకుల రాములు,గోపి, బాబ్లీగౌడ్, శ్రీనివాసచారి,శివాచారి, జగదీష్, రేణుక,సత్యనారాయణ, ఎం స్ రెడ్డి,సూరిబాబు, ప్రేమ్,శేఖర్, లక్ష్మీ,వెంకటరమణ,గణేష్,నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ పోషకాహార వారోత్సవాన్ని వైభవంగా జరుపుకొన్న ఏఐఎన్‌యూ

## కిడ్నీల ఆరోగ్యానికి ఆహారమూ ముఖ్యమే : వైద్య నిపుణుల సూచనలు





హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: మన సంపూర్ణ ఆరోగ్యానికి, అందులోనూ కిడ్నీలు ఆరోగ్యంగా ఉండాలంటే పోషకాహారం చాలా ముఖ్యమని వైద్య నిపుణులు తెలిపారు. కిడ్నీ, యూరాలజీ దేశంలో అతిపెద్ద సింగిల్ స్పెషాలిటీ ఆస్పత్రులలో ఒకటైన ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ (ఏఐఎన్‌యూ) బంజారాహిల్స్ శాఖ ఆధ్వర్యంలో జాతీయ పోషకాహార వారోత్సవాలను వైభవంగా చేసుకున్నారు. కిడ్నీలు ఆరోగ్యంగా ఉండాలంటే సమతుల పోషకాహారం ముఖ్యమని ఏఐఎన్‌యూ వైద్యులు వెల్లడించారు. మనం తినే ఆహారం నేరుగా కిడ్నీల పనితీరుపై ప్రభావం చూపుతుందని, ముఖ్యంగా దీర్ఘకాల కిడ్నీ వ్యాధి (సీకేడీ), అధిక రక్తపోటు, మధుమేహం లాంటివి ఉన్నవాళ్లు ఆహారం విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ఈ సందర్భంగా ఏఐఎన్‌యూ బంజారాహిల్స్ ఆస్పత్రికి చెందిన సీనియర్ కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్, ట్రాన్స్‌ప్లాంట్ ఫిజిషియన్ డాక్టర్ శ్రీకాంత్ గుండ్లపల్లి మాట్లాడుతూ, “మన శరీరంలో వ్యర్థాలను ఫిల్టర్ చేయడంతో పాటు మన సమగ్ర ఆరోగ్యాన్ని కాపాడడంలో కిడ్నీలు చాలా కీలకం. ఆహారంలో కొద్దిపాటి మార్పులు.. అంటే ఉప్పు తగ్గించడం, తగినంత ప్రోటీన్లు తీసుకోవడం, తాజా ఆహారాన్నే తినడం ద్వారా కిడ్నీ వ్యాధి ముప్పును గణనీయంగా తగ్గించుకోవచ్చు. ప్రస్తుత ప్రపంచంలో ఉప్పు, పంచదార ఈ రెండూ మన ఆరోగ్యాన్ని తీవ్రంగా దెబ్బతీసే తెల్లటి విషాలు. వాటిని ఎంత తగ్గిస్తే మన కిడ్నీ వ్యాధి ముప్పు అంత తగ్గుతుందని చెప్పారు. చీఫ్ క్లినికల్ డైటీషియన్ పి. తులసి మాట్లాడుతూ, “జీవనశైలి సమస్యలను నిరోధించడానికి, ఇతర వ్యాధులు రాకుండా చూసుకోవడానికి ఆహారం ఎంత ముఖ్యమో చెప్పడానికి జాతీయ పోషకాహార వారోత్సవం సరైన సందర్భం. ఇటీవలి కాలంలో చాలామందికి కిడ్నీలలో రాళ్లు ఏర్పడుతున్నాయి. దీని గురించి విన్నప్పుడు దాదాపు ప్రతి ఒక్కరూ మంచినీళ్లు ఎక్కువగా తాగాలని, అలాగే మూత్రవిసర్జన ఎక్కువగా జరిగేందుకు ఉపయోగపడే డైయూరెటిక్స్ మాత్రలు తీసుకోవాలని చెబుతారు” అన్నారు.

జాతీయ పోషకాహార వారోత్సవాల సందర్భంగా ఏఐఎన్‌యూలో రోగులకు ప్రత్యేక డైట్ కన్సల్టేషన్లు, కిడ్నీలు ఆరోగ్యంగా ఉండడానికి ఏవేం తినాలో వాటి రెసిపీలు చెప్పడంతో పాటు.. ఊబకాయం, అధిక రక్తపోటు, మధుమేహాలను ఆరోగ్యకరమైన ఆహారంతో ఎలా అధిగమించాలో చెప్పే సమాచారపూర్వక చర్చలు కూడా ఉంటాయి.

# ఆఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షులుగా మాంజాల రమేష్ ఎన్నిక



హాయత్ నగర్, మేజర్ న్యూస్ :ఆఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా మాంజాల రమేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం జాతీయ అధ్యక్షులు వేముల లక్ష్మణ్, జాతీయ జనరల్ సెక్రటరీ గుంజ శ్రీనివాస్ లు ప్రకటించారు. ఈ మేరకు వారు మాంజాల రమేష్ కు ఎన్నిక ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. హైదరాబాద్, బషీర్ బాగ్ లోని సంఘం రాష్ట్ర కార్యాలయంలో సోమవారం జరిగిన రాష్ట్ర సర్వసభ్యసమావేశం జరిగింది. ఈ సందర్బంగా వేముల లక్ష్మణ్ మాట్లాడుతూ.. ఓబీసీ లో అత్యంత వెనుకబడిన వడ్డెర సామాజికవర్గం ఎదుర్కుంటున్న అనేక సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కారం కొరకు కృషి చేయాలన్నారు. గుంజ శ్రీనివాస్ మాట్లాడుతూ, మన ముందున్న ప్రధాన డిమాండ్లు వడ్డెర సామాజికవర్గాన్ని ఎస్టీ జాబితాలో చేర్చడం, రాష్ట్రంలో వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకరావాలని, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకునిగా తనవంతు సహాయసహకారాలు అందిస్తానని చెప్పారు. నూతనంగా రాష్ట్ర అధ్యక్షులు మాంజాల రమేష్ మాట్లాడుతూ, రాష్ట్రంలో అన్ని జిల్లాలు పర్యటించి వడ్డెరుల సమస్యలను తెలుసుకుంటానని అన్నారు. వడ్డెర సామజిక వర్గం అభ్యున్నతికి , సమాజ ప్రగతి కోసం తన వంతు కృషి చేస్తానని వ్యక్తం చేసారు. తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర కమిటీ తోపాటు జాతీయ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి వేముల లక్ష్మణ్, గుంజ శ్రీనివాస్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో జాతీయ మహిళా అధ్యక్షురాలు వేముల తిరుమల దేవి, రాష్ట్ర నాయకులూ రేపాని కాశీనాథ్, డాన్ శ్రీను, సంపంగి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైస్ బ్రాన్ ఆయిల్ వంటగదిలో నిశ్శబ్ద ఆరోగ్య విప్లవం

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : రోజువారీ వంటలో ఉపయోగించే నూనె ఇప్పుడు ఆరోగ్యాన్ని ప్రభావితం చేసే ప్రధాన ఎంపికగా మారింది. అలాంటి సందర్భంలో రైస్ బ్రాన్ ఆయిల్ గుండె ఆరోగ్యం, రోగనిరోధక శక్తి, మొత్తం శ్రేయస్సుకు మద్దతు ఇచ్చే శాస్త్రీయ ఆధారిత ప్రయోజనాలతో ప్రత్యేకంగా నిలుస్తోంది.

బియ్యం ధాన్యం బయటి పొర నుండి తీసే ఈ నూనెలో మంచి కొవ్వులు, యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు ఉండి, చెడు కొలెస్ట్రాల్ తగ్గించి మంచి కొలెస్ట్రాల్ పెంచుతుందని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల కొలెస్ట్రాల్ 7 శాతం వరకు, గుండె సంబంధిత ప్రమాదాలు 2.7 శాతం వరకు తగ్గుతాయని అధ్యయనాలు చూపించాయి. డాక్టర్ డి. నాగేశ్వర్ రెడ్డి (ఛైర్మన్, ఏఐజి హాస్పిటల్స్) మాట్లాడుతూ రైస్ బ్రాన్ ఆయిల్‌లోని గామా-ఒరైజనాల్ మరియు టోకోట్రినాల్స్ కొలెస్ట్రాల్ నియంత్రణలో, రోగనిరోధక శక్తి పెంపులో ముఖ్య పాత్ర పోషిస్తాయని తెలిపారు. చిన్నప్పటి నుంచే ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు పెంచుకోవడం అవసరమని ఆయన సూచించారు. ఫ్రీడమ్ రైస్ బ్రాన్ ఆయిల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ పి. చంద్రశేఖర రెడ్డి మాట్లాడుతూ వినియోగదారులు ఇప్పుడు జాగ్రత్తగా ఎంపికలు చేసుకుంటూ, ఆరోగ్యానికి మద్దతు ఇచ్చే రైస్ బ్రాన్ ఆయిల్ వంటి సహజ ఎంపికలను ప్రాధాన్యం ఇస్తున్నారని అన్నారు. భారతీయ వంటల్లో తప్పనిసరి అయిన డీప్-ఫ్రైయింగ్‌కి అనువుగా ఉండే అధిక స్మోక్ పాయింట్ కారణంగా రైస్ బ్రాన్ ఆయిల్ వంటకాలను రుచికరంగా మాత్రమే కాకుండా ఆరోగ్యకరంగా కూడా మారుస్తుంది. కేవలం వంట నూనె కాదు రైస్ బ్రాన్ ఆయిల్ మీ వంటగదిలో నిశ్శబ్ద ఆరోగ్య విప్లవం.

## ఘనంగా కూకట్‌పల్లి టీం భజరంగ్ దళ్ వినాయక నిమజ్జన కార్యక్రమం

### ప్రత్యేక పూజలు చేసిన పారిశ్రామికవేత్తలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని కూకట్ పల్లి ప్రాత గ్రామంలో గల టీం బజరంగ్ దళ్ వినాయకుని మండపం వద్ద పలువురు నాయకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ పారిశ్రామికవేత్తలు కురుమయ్య గారి కొండలరావు, ఆర్షణపల్లి దామోదర్ రావు(ఏ డి ఆర్), తీగల శ్రీనివాసరావు తదితరులను ప్రత్యేక పూజల అనంతరం ఉత్సవ్ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కుర్మయ్య గారి వెంకట్ రావు, జగత్ రావు, కె తేజవర్ధన్ రావు, నవీన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# సారస్వత పరిషత్తు పురస్కారాలు

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన సాహితీ ప్రముఖులకు తెలంగాణ సారస్వత పరిషత్తు 2025 సంవత్సరానికి ధర్మనిధి సాహిత్య పురస్కారాలు ప్రకటించింది. డాక్టర్ రాయారావు సూర్యప్రకాశరావుకు ఎర్రం రెడ్డి రంగనాయకమ్మ పురస్కారం, వేముగంటి మురళీకృష్ణ కు ఆలూరి బైరాగి పురస్కారం, డా.సంధ్యా విప్లవ్ కు డా.పాకాల యశోదా రెడ్డి పురస్కారం, పింగిలి సుదర్శన్ రెడ్డికి డా.వానమామలై వరదాచార్య పురస్కారం ప్రదానం చేస్తారు. డా.పొణుగోటి సరస్వతికి డాక్టర్ చింతపల్లి వసుంధరా రెడ్డి జానపద విజ్ఞాన పురస్కారం, డా.తూర్పు మల్లారెడ్డికి డా.బెజవాడ గోపాల్ రెడ్డి పురస్కారం, డా. సాగి కమలాకర శర్మకు డా. దివాకర్ల వెంకటావధాని పురస్కారం, కందుకూరి అంజయ్యకు డా. రావికంటి వసునందన్ పురస్కారం,మ్యాకం రవికుమార్ కు విశాల సాహితీ బిఎస్ రాములు పురస్కారం అందజేయనున్నట్టు పరిషత్తు ప్రధాన కార్యదర్శి డా. జె. చెన్నయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 18వ తేదీ సాయంత్రం 5.30కి పరిషత్తులో అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షతన జరిగే సభలో పురస్కారాలు అందజేయనున్నట్టు ప్రకటించారు.

పురస్కారం కింద 5000 రూపాయల నగదు, జ్ఞాపిక, ప్రశంసా పత్రం, శాలువాతో సత్కరించనున్నట్టు వెల్లడించారు.

# రజక సంఘం భూమి పరిరక్షణకు చర్యలు

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: గౌతంనగర్ అన్నపూర్ణ సొసైటీని అనుకొని ఉన్న రజక సంఘం భూమిని కొంతమంది కబ్జా చేస్తున్నా రని, దీని పరిరక్షణకు తగిన చర్యలు తీసుకో వాలని తెలంగాణ యువజన రజక సంఘం మల్కాజిగిరి ప్రెసిడెంట్ పి.కిరణ్ కుమార్ కోరారు. సోమవారం ఆయన, మల్కాజిగిరి రజక సంఘం కమిటీ సభ్యులతో వెళ్లి మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసి ఈ భూమిని కాపాడాలని కోరారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి మాట్లా డుతూ, రజకులకు అండగా ఉంటా నని, ఈ విషయాన్ని తాను కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్ళి భూ పరిరక్షణకు చర్యలు తీసుకుంటా నని భరోసానిచ్చారు. ఎమ్మెల్యే ను కలిసిన వారిలో తెలంగాణ యువజన రజక సంఘం మల్కాజిగిరి ప్రెసిడెంట్ పి.కిరణ్ కుమార్, జె.నాగేష్, వి.మాధవి, సిహెచ్ శంకర్, జె.రమేష్, జె.వెంకటేష్, శ్రీకాంత్, బి.నరసింహ, భాస్కర్, నాగయ్య, రామచందర్ తదితరులు ఉన్నారు

# విద్యార్థులు విద్యతోపాటు క్రీడా రంగాల్లో రాణించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక తర్ఫీదును అందించాలి

## జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధనను అందించి, వారిని విద్యాతోపాటు క్రీడా రంగాల్లోకూడా రాణించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక తర్ఫీదును అందించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ఉపాధ్యాయులను సూచించారు. సోమవారం నాంపల్లిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి తగిన దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని,విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందాలన్నారు. పాఠశాలల్లో మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహార పదార్థాలు అందించాలని,డిజిటల్‌విద్యా బోధనకు ఏక్కువ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. 10వ తరగతి విద్యార్థులకు గ్రేడింగ్‌ద్వారా విద్యా బోధన అందించి వంద శాతం ఉత్తీర్ణత ఉండేలా చూడాలన్నారు. విద్యార్థులకు విద్యతోపాటు వివిధ క్రీడల్లో రాణించేలా ప్రత్యేక తర్ఫీదును అందించాలన్నారు. తదుపరి తరగతి గదులను పరిశీలించి విద్యార్థులకు అందుతున్న విద్యా బోధన తీరును పరిశీలించి ఎఫ్.ఆర్.ఎస్. తీరుపై అడిగితెలుసుకున్నారు. విద్యార్థుల సంఖ్య,అందిస్తున్న మెనూ విధానం గత సంవత్సరం ఉత్తీర్ణత శాతం తదితర అంశాలపై ఉపాధ్యాయులు జిల్లా కలెక్టర్‌కు వివరించారు. తదుపరి పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశీలించి ఏప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి.ఈ.ఓ.ఆర్. రోహిణి, నాంపల్లి జోన్ డిప్యూటీ ఏడ్యుకేషనల్ ఆఫీసర్ బానోతు వేంకటేశ్వర్లు,జోన్ డిప్యూటీ ఐ.ఓస్. డా. జి.విశ్వనాథ్ గుప్తా,హెచ్.ఎం. హబీబా,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర తుది ఓటర్ల జాబితా తయారీకి రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలి

## హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) : జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికలకు సంబంధించి తుది ఓటర్ల జాబితా సమగ్రంగా సిద్ధం చేసేందుకు అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి సహకారం అందించాలని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి , జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ కోరారు. సోమవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమంపై రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. భారత ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం ఇంటిగ్రేటెడ్ డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా సెప్టెంబర్ 2, 2025న ప్రచురించామనీ అన్నారు. ముసాయిదా జాబితా ప్రకారం మొత్తం 139 లొకేషన్ లు, 407 పోలింగ్ స్టేషన్లు ఉండగా 3 లక్షల 92 వేల 669 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఈ జాబితాను అన్ని రాజకీయ పార్టీలకు అందజేసినట్లు, అలాగే తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ వెబ్‌సైట్లలో కూడా అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.ప్రతి పోలింగ్ కేంద్రానికి బూత్ లెవల్ ఏజెంట్లను (%దీూాం%) నియమించి, పారదర్శకంగా, ఖచ్చితంగా జాబితా సవరణలో భాగస్వాములు కావాలని పార్టీ ప్రతినిధులను కోరారు. సెప్టెంబర్ 17 వరకు దరఖాస్తులు, అభ్యంతరాల స్వీకరణకు అవకాశం ఉందన్నారు.జూలై 1, 2025 నాటికి 18 ఏళ్లు పూర్తిచేసుకున్న అర్హులైన పౌరులు, సెప్టెంబర్ 17లోపు తప్పనిసరిగా ఓటరుగా నమోదు అయ్యేలా చూడాలన్నారు. జాబితాలో ఏమైనా సవరణలు, మార్పులు చేర్పులు చేయాల్సి ఉంటే సెప్టెంబర్ 17లోపు సంబంధిత దరఖాస్తు ఫారాలు సమర్పించాలని చెప్పారు.ఇప్పటి వరకు ఫారం-6, 6%ూ%, 7, 8 ద్వారా వచ్చిన 2,855 దరఖాస్తులు , అభ్యంతరాల్లో 8.62 శాతం దర ఖాస్తులను పరిష్కరించామని, మిగతా దరఖాస్తు లను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని కర్ణన్ తెలిపారు.జూబ్లిహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతి అర్హులైన ఓటరును జాబితాలో చేర్చేందుకు, తప్పులేని ఓటర్ల జాబితా సిద్ధం చేసేందుకు రాజకీయ పార్టీల సహకారం అత్యంత అవసరమని అన్నారు. తుది ఓటర్ల జాబితా సెప్టెంబర్ 30, 2025న ప్రచురించబడుతుందని పేర్కొన్నారు. సమావేశానికి ఎల్.బి.నగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, సికింద్రాబాద్ కాంటోన్మెంట్ బోర్డు జాయింట్ సీఈఓ పల్లవి విజయవన్ శి, అదనపు కమిషనర్ (ఎలక్షన్స్) మంగళతాయారు హాజరయ్యారు. రాజకీయ పార్టీల తరపున నందేశ్ కుమార్ (బహుజన్ సమాజ్ పార్టీ), పి. వెంకట రమణ, పవన్ కుమార్ (భారతీయ జనతా పార్టీ), విజయ్ మల్లంగి (ఆమ్ ఆద్మీ పార్టీ), ఎం. శ్రీనివాసరావు (కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా% -%మార్క్సిస్టు), రాజేష్ కుమార్ (ఇండియన్ నేషనల్ కాంగ్రెస్), వై. జయసింహ, కె. మాధవ్ (భారత్ రాష్ట్ర సమితి), కె. జోగేందర్ సింగ్, ప్రశాంత్ యాదవ్ (తెలుగుదేశం పార్టీ), సయ్యద్ ముస్తాక్ (ఎఐఎంఐఎం) తదితరులు హాజరయ్యారు. సమావేశానికి ముందుగా, హైదరాబాద్ జిల్లాలో జీఐఎస్ ఆధారిత నజరి నక్ష తయారీ కార్యాచరణ ప్రణాళికపై జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ రాజకీయ పార్టీల ప్రతినిధులతో చర్చించారు.

# పేదల సంక్షేమానికి ప్రభుత్వ చర్యలు

## -పీసీసీ ఉపాధ్యక్షురాలు డాక్టర్ కోట నీలిమ



అమీర్ పేట,మేజర్ న్యూస్: పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పీసీసీ ఉపాధ్యక్షురాలు డాక్టర్ కోట నీలిమ అన్నారు.నియోజకవర్గానికి చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆమె సోమవారం అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలతో పేద,మధ్య తరగతి ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు.వారు నాణ్యమైన వైద్యం పొందడానికి సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక సాయం చేస్తోందని చెప్పారు.తద్వారా వారు అనారోగ్యం నుంచి కోలుకొని ఆరోగ్యకరమైన జీవితం సాగించేందుకు చేయూతనిస్తోందని స్పష్టం చేశారు.అర్హులైన ప్రతిఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు విశాల్ సూదం,చిరంజీవి,కృష్ణ,నవాజ్,నజీర్,అక్బర్, తస్లీమ్,లలిత,జులేఖ,బుశ్రా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు మరమ్మతుల పనులను పరిశీలించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్ నల్లగండ్ల మెయిన్ రోడ్డు పూర్తిగా గుంతల మయమైపోవడంతో వాహనదారులు ట్రాఫిక్ సమస్య ఎదుర్కొంటున్న నేపథ్యంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ సంబంధిత అధికారులతో చర్చించి వెంటనే సీసీ ప్యాచ్ వర్క్ పనులను చేపట్టాలని ఆదేశించారు. జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులు వెంటనే స్పందించి ప్యాచ్ వర్క్ పనులను పూర్తి చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం మాట్లాడుతూ ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకు వస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు.

## కెకెఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్‌కు

# కోటి దీపోత్సవ ఆహ్వానం




జీడిమెట్ల మేజర్ న్యూస్ : గాజులరామారంలో శ్రీశ్రీ నాకులేశ్వరిదేవి సిద్ధిపీఠం ఆధ్వర్యంలో ఘనంగా కోటి దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ సందర్బంగా కెకెఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్ ని సిద్ధిపీఠం సభ్యులు కలిసి ఆహ్వానం పలికారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారంలో శ్రీ శ్రీ నాకులేశ్వరిదేవి సిద్ధిపీఠం ఆధ్వర్యంలో నిర్వహించే కోటి దీపోత్సవ కార్యక్రమానికి కెకెఎం ట్రస్ట్ చైర్మన్, కాంటెస్టెడ్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ ను సోమవారం ఆహ్వానించారు. అనంతరం కూన శ్రీనివాస్ గౌడ్ ఆహ్వానన్ని స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో నందు పంతులు, లలిత్ రాజు, నరసింహ, ఆలయ కమిటీ వారు పాల్గొన్నారు.

# పార్టీ గెలుపే మన లక్ష్యం

## గులాబి శ్రేణులకు కృష్ణారావు మార్గనిర్దేశం

ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్.. జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి రానున్న ఉప ఎన్నికల్లో కారు గుర్తు గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఆ పార్టీ నేత, కూకట్‌పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణా రావు మార్గనిర్దేశం చేశారు. ఈ మేరకు డివిజన్ పరిధిలోని షంషీర్ ఫంక్షన్ హాల్‌లో సోమవారం సాయంత్రం నిర్వహించిన బూత్ స్థాయి సమీక్ష సమావేశంలో కృష్ణా రావు మాట్లాడుతూ గత కేసీఆర్ పాలనలో చేపట్టిన అభివృద్ధి, అమలు పరిచిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకవెళ్ళడంతో పాటు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రజలకు ఇచ్చిన హామీలు ఎంత వరకు నెరవేర్చుతున్నారో వారికి వివరించాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకత మనకు కలిసి వచ్చే అంశం. మనం చేయాల్సిందల్లా కేసీఆర్ నేతృత్వంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు పరిచిన షాదీముభారక్, కళ్యాణలక్ష్మి, 24 గంటల కరెంటు, ప్రతీ నెల పింఛన్లు, త్రాగుసాగు నిరు సరఫర లాంటి సంక్షేమ పథకాలు మనకు ఉన్న బలాలు ఆఆ పథకాలు ప్రజల్లోకి తీసుకవెళ్ళి కారు పార్టీ గెలుపుకు మనమందరం కృషి చేయాల్సిన అవసరముందని పార్టీ శ్రేణులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి కోఆర్డినేటర్ సతీష్ అరోరా, కార్పొరేటర్లు ముద్దం నర్సింహా యాదవ్, ఆవుల



రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, జూపల్లి సత్యనారాయణ, మందాడి శ్రీనివాస్ రావు, మహేశ్వరి శ్రీహరి, నేతలు మహమ్మద్ గౌసుద్దీన్, పగడాల బాబురావు, తూము శ్రవణ్ కుమార్, కృష్ణా రెడ్డి, ఎర్రగడ్డ డివిజన్ నేతలు సంజీవ, షరీఫ్ ఖురేషి, అజీం తదితరులు పాల్గొన్నారు.

## డల్లాస్ ఆప్త బిజినెస్ ఫోరం సమావేశంలో .... ప్రత్యేక ఆహ్వానితుడిగా మిరియాల రాఘవరావు



చందానగర్,మేజర్ న్యూస్ : అమెరికాలోని డల్లాస్‌లో అమెరికన్ ప్రోగ్రెసివ్ తెలుగు అసోసియేషన్ (ఆప్త) ఆధ్వర్యంలో బిజినెస్ ఫోరం సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారత ప్రముఖ పరిశ్రామికవేత్త మిర్యాల రాఘవరావు ప్రత్యేక ఆహ్వానితుడిగా హాజరయ్యారు. ఆయనను ఆప్త సభ్యులు సాదరంగా ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. సమావేశంలో మిరియాల రాఘవరావు వ్యాపార అవకాశాలపై తన అనుభవాలను పంచుకుంటూ భారత దేశంలో విస్తారమైన పెట్టుబడి అవకాశాలున్నాయన్నారు. హైటెక్, స్టార్టప్, తయారీ రంగాలలో పెట్టుబడులు పెడితే మంచి లాభాలను పొందడమే కాకుండా ఉద్యోగ సృష్టికి దోహదపడుతుందన్నారు. హైదరాబాద్‌లో జరిగిన కాటలిస్ట్ ప్రోగ్రాం ద్వారా ఎంతో మంది యువ పారిశ్రామిక వేత్తలకు మార్గదర్శకత లభించిందని, అలా ఏర్పడిన స్టార్టప్‌లు ఈరోజు విస్తరిస్తున్నాయని గుర్తుచేశారు. ఆప్త సభ్యుల సహకారంతో హైదరాబాద్‌లోనే ఒక ప్రత్యేక ఆఫీసు ఏర్పాటు చేస్తే, అమెరికాలో ఉన్న తెలుగు వ్యాపార వేత్తలు, భారతదేశ పారిశ్రామికవేత్తల మధ్య సరళమైన అనుసంధానం ఏర్పడి అందరికీ మేలు జరుగుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ ఆప్త అధ్యక్షుడు ఏలూరి నటరాజ్, బిజినెస్ ఫోరం కన్వీనర్ తేజ్ పాక్యాల, ఉమా శీతల, శ్రీని రావు శీలం, శరత్ కవి, సుబ్బు చెన్నం, బత్తుల సురేష్ చిలంకుర్తి పాల్గొన్నారు.

## హఫీజ్ పేట్ డివిజన్‌లో సమస్యలను పరిష్కరించాలని డీసీ బోయిన మహేష్ యాదవ్ వినతి

హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని వివిధ సమస్యలపై చందానగర్ జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ కి బీజేపీ నాయకులు, కాలనీ వాసులతో కలిసి బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యుడు బోయిన మహేష్ యాదవ్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హఫీజ్ పేట్ డివిజన్ మొత్తం సమస్యల మయంగా మారిందని అన్నారు. ఎన్ని సార్లు అధికారులకు వినతి పత్రాలు ఇచ్చిన అధికారులు వచ్చి చూసి పోవడం తప్ప ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా సమస్యలు అలాగే ఉన్నాయని అన్నారు. శానిటేషన్ చాలా అధ్వాన్నంగా ఉందని, హఫీజ్ పేట్ లోని శ్మశానవాటిక స్థాపన జరిగి ఇప్పటికి రెండు సంవత్సరాలు పూర్తయిన కనీసం ఇప్పటి వరకు కూడా కొంత పనులు కూడా పూర్తి చేయలేకపోవడం సిగ్గు చేటని అన్నారు.డివిజన్ పరిధిలో వర్షాలు కురిస్తే ఇప్పటికి కొన్ని ప్రాంతాలు నీటిమయం అవుతున్నాయని. ఆ ప్రాంతాల్లో అధికారులు, నాయకులు సమస్యలు ఉన్నప్పుడు చూసి పోవడం తప్ప ఇప్పటివరకు ఎటువంటి సమస్యలను పరిష్కరించాలేక పోవడం ఇటు అధికారులకు అటు ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకపోవడాన్ని నిరూపిస్తుందని అన్నారు. మదీనాగూడలో ప్రతి సంవత్సరం మహిళలు బతుకమ్మ సమయంలో నిమజ్జన సమస్యను ఎదుర్కొంటున్నారని, మదీనాగూడ పరిధిలో అనేక చెరువులు ఉన్నా ఎక్కడ కూడా నిమజ్జనం కొలను లేదని, అధికారులు ఈ



సమస్యపై స్పందించి బతుకమ్మలను వేయటానికి ఈల్ల చెరువులో కొలను నిర్మించాలని అన్నారు. ఈ సమస్యలను అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలని లేని పక్షంలో ప్రజా ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పవన్ , సురేష్ కురుమ, శివ ముదిరాజ్, దేవేందర్ దాస్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్బీనగర్‌లో ఘనంగా, ప్రశాంతంగా గణేష్ నిమజ్జన కార్యక్రమం

### పోలీస్ అధికారులు, సిబ్బందికి గద్దె విజయ్‌నేత కృతజ్ఞతలు

### సిఐ మహేష్‌తో పాటు ఎస్ఐలను శాలువాలతో సత్కరించిన విజయ్‌నేత



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎల్బీనగర్ నియోజకవర్గంలో గణేష్ నిమజ్జనం కార్యక్రమం ప్రశాంతంగా, ఘనంగా జరిగింది. నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా నిరంతరాయంగా విధులు నిర్వహించిన పోలీస్ అధికారులు, సిబ్బందికి బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, సామాజిక కార్యకర్త గద్దె విజయ్‌నేత కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు వనస్థలిపురం సిఐ మహేష్ గౌడ్, ఎస్.ఐలు రవి, గిరీష్‌కుమార్‌లతో పాటు సిబ్బందిని శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్‌రావు, కశ్యప్, హజరత్‌నాయుడు, కిషోర్ గౌడ్, జై గురు గౌడ్, సంతోష్, జై సింహగౌడ్ తదితరులు ఉన్నారు.

## వేలంపాటలో గణేష్ లడ్డూను దక్కించుకున్న కుమ్మరి కైతాపూరం శ్రీశైలం



హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం హఫిజ్ పేట్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ హఫిజ్ పేట్ లో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవా లు ఘనంగా నిర్వహించారు. శనివారం రాత్రి నిర్వహించన లడ్డూ వేలం పాటలో కుమ్మరి కైతాపూరం శ్రీశైలం రూ.6 లక్షల 30 వేలకు కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా హనుమాన్ యూత్ సభ్యులు కుమ్మరి కైతాపూరం శ్రీశైలంని అభిన ందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారం.. అనంతరం వినాయకులను ఊరేగింపు నిర్వహించి కోనేరులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో నరేందర్ గౌడ,తలారి వినోద్ ముదిరాజ్, సూర్యం,దేవేందర్, రాజు,సంతోష్, సుధాకర్,శివ,ఫిష్ వెంకట్, కుమ్మరి రాజు,శేఖర్,ప్రవీణ్, రంజిత్, ఆదిత్య మెడికల్స్ చింటూ,కుమ్మరి వీరేష్, ముని గొండ రవి,విక్రమ్, శేఖర్,రాజు సురేష్,బాలు,రాము,నరేష్ కాంబ్లీ, నాగరాజ్, భరత్, మహేష్, నారాయణ,హనుమాన్ యూత్ సభ్యులు,గ్రామ పెద్దలు, పిల్లలు,మహిళలు, భక్తులు,గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సర్వే నంబర్ 100, 101లలో ఉన్న ప్రభుత్వ భూమిని కాపాడాలని సీపీఎం కార్యదర్శి చల్లా శోభన్ వినతి

మియాపూర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని మియాపూర్‌లో ఉన్న ప్రభుత్వ భూమిని కబ్జాదారుల చెర నుంచి రక్షించాలని కోరుతూ హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు శేరిలింగంపల్లి సీపీఎం కార్యదర్శి చల్లా శోభన్ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా శోభన్ మాట్లాడుతూ మియాపూర్‌లోని సర్వే నంబర్ 100, 101లలో ఉన్న ప్రభుత్వ భూమిని కొందరు కబ్జా చేస్తున్నారని అన్నారు. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ సర్వే నంబర్ 337, 338 అని చెబుతూ ఆ భూమిని కబ్జా చేస్తున్నారని తెలిపారు. శేరిలింగంపల్లి మండల సర్వేయర్, హెచ్ఎండీఏ సర్వేయర్‌లు ఆ భూమిని సర్వే చేశారని, దాన్ని ప్రభుత్వ భూమి అని నిర్ధారించిన తరువాత కూడా కబ్జా ఆగలేదని అన్నారు. ఆ స్థలంలో అక్రమంగా భవన నిర్మాణం చేపట్టారని అన్నారు. అందులో కొందరు ప్రజలు తెలియక ప్లాట్స్‌ను కొనుగోలు చేస్తున్నారని అన్నారు. వెంటనే కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ భూమిని రక్షించాలని కోరారు.

## గీతంలో మాక్ డ్రిల్

### అత్యవసర సంసిద్ధతను బలోపేతం చేయడంపై దృష్టి, విపత్తు సమయంలో ఒడుపుగా వ్యవహరించడంపై శిక్షణ



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: సంక్షోభ పరిస్థితులలో విద్యార్థులు, సిబ్బంది భద్రతను నిర్ధారించడానికి, అత్యవసర సంసిద్ధతను బలోపేతం చేసి, విపత్తు సమయంలో ఒడుపుగా వ్యవహరించడంపై శిక్షణ ఇచ్చేందుకు గాను హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో సోమవారం మాక్ డ్రిల్ ను నిర్వహించారు. అంతేగాక, గాయపడిన వ్యక్తులు, వయసు మళ్లినవారు, మహిళలు, ఇతరులను దుర్భలమైన ప్రదేశాల నుంచి సురక్షిత ప్రాంతాలకు తరలించి, రక్షించడంలో సిబ్బందికి శిక్షణ ఇవ్వడానికి కూడా ఈ మాక్ డ్రిల్ ఉపకరించింది. ఆకస్మిక అగ్ని ప్రమాదాలు, లేదా ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరిగిన వెంటనే ఆ సమాచారాన్ని నిర్ధారించుకుని తక్షణమే స్పందించడం గురించి విద్యార్థులు, సిబ్బందిలో అవగాహన కల్పించడం లక్ష్యంగా ఇది సాగింది. ఆతిథ్య విభాగం-క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్ పర్యవేక్షణలో డైరెక్టర్ ఆఫ్ సెక్యూరిటీ సీనియర్ మేనేజర్ సంతోష్ కుమార్ యాదవ్ అడ్లా ఈ మాక్ డ్రిల్ కు నేతృత్వం వహించారు. ఇందులో పలువురు సెక్యూరిటీ అధికారులు, పర్యవేక్షకులు, గార్డులతో పాటు వైద్య సిబ్బంది కూడా పాల్గొన్నారు. అగ్ని సంబంధిత సంఘటనలు, అత్యవసర పరిస్థితులను నిర్వహించడంపై విద్యార్థులు, సిబ్బందికి అవగాహన కల్పించారు. తక్షణం ఎలా స్పందించాలి, ఎటువంటి జాగ్రత్తలు పాటించాలి, ఏయే పనులు చేయకూడదో వివరించారు. అగ్నిమాపక భద్రతా చర్యలు, అగ్నిమాపక పరికరాల వినియోగం, సంక్షోభాల సమయంలో త్వరిత నిర్ణయం తీసుకోవడంపై ప్రదర్శనలతో సహా భద్రతా సిబ్బంది ఆచరణాత్మక శిక్షణను అందించారు. ఈ మాక్ డ్రిల్ లో దాదాపు 300 మంది విద్యార్థులు, సిబ్బంది చురుకుగా పాల్గొన్నారు. ఇటువంటి శిక్షణ, అవగాహన కార్యక్రమాలు క్రమం తప్పకుండా నిర్వహించి, భద్రతా సంస్కృతిని పెంపొందించడంలో గీతం బలమైన నిబద్ధతను ఈ మాక్ డ్రిల్ ప్రతిబింబించింది.

# ప్రజావాణి ఆర్జీలకు సత్వర పరిష్కారం చూపాలి

**• కమీషనర్ ఆర్.వి.కర్ణన్ • జీహెచ్ఎంసీ వ్యాప్తంగా ప్రజావాణికి 140 ఆర్జీలు**



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు, విన్నపాలను సత్వరమే పరిష్కరించాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు కమీషనర్ కు తమ విన్నపాలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రజల నుండి అందిన ఫిర్యాదులను కమీషనర్ క్షుణ్ణంగా పరిశీలించి సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ ఆర్.వి కర్ణన్ మాట్లాడుతూ... ప్రజల విన్నపాల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వహించవద్దని అధికారులను ఆదేశించారు. అర్జీదారులు ఒకే సమస్య పై పదేపదే రాకుండా హెచ్ఓడి లు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 51 విన్నపాలు రాగా, అందులో టౌన్ ప్లానింగ్ విభాగానికి 25, హెల్త్ అండ్ శానిటేషన్ 8, ట్యాక్స్ సెక్షన్ 7, ఇంజనీరింగ్, ఫైనాన్స్ అకౌంట్ విభాగాలకు 4 చొప్పున, ల్యాండ్ అక్విజిషన్ విభాగానికి ఒక ఫిర్యాదు అందగా, ఫోన్ ఇన్ ద్వారా 2 ఫిర్యాదులు అందాయి. జిహెచ్ఎంసి పరిధిలోని ఆరు జోన్లలో మొత్తం 89 అర్జీలు వచ్చాయి. అందులో సికింద్రాబాద్ జోన్ లో 28, కూకట్ పల్లి జోన్ లో 24, శేరిలింగంపల్లి జోన్ లో15, చార్మినార్ జోన్ లో 12, ఎల్బీనగర్ జోన్ లో 10 ఫిర్యాదులు అందాయి. కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్లు వేణు గోపాల్, రఘు ప్రసాద్, గీతా రాధిక, సుభద్రాదేవి, సిసిపి శ్రీనివాస్, అడిషనల్ ఎస్.పి (విజిలెన్స్) సుదర్శన్, సి ఈ రత్నాకర్, హౌసింగ్ సి ఈ నిత్యానంద, అడిషనల్ సి సి పి లు గంగాధర్, వెంకన్న, ప్రదీప్, చీఫ్ వెటర్నరీ అబ్దుల్ వకీల్, తదితరులు పాల్గొన్నారు.

## రైలు కార్యకలాపాల భద్రతపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించిన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ సత్య ప్రకాష్, ప్రధాన విభాగాధిపతులతో కలిసి జోన్ వ్యాప్తంగా రైలు కార్యకలాపాల భద్రతపై వివరణాత్మక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విజయవాడ, గుంతకల్లు , గుంటూరు, సికింద్రాబాద్, హైదరాబాద్, నాందేడ్ డివిజన్ల మొత్తం ఆరు డివిజన్ల డివిజనల్ రైల్వే మేనేజర్లు (డి.ఆర్.ఎంలు) వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. శ్రీవాస్తవ రైల్వే యార్డులలో భద్రతా ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని నొక్కి చెప్పారు. యార్డుల వద్ద రైళ్లను షంటింగ్ చేసే సమయంలో పాటించాల్సిన భద్రతా సూచనలపై ఆయన చర్చించారు. జోన్ వ్యాప్తంగా ఇంజనీరింగ్, సిగ్నల్ %ಂ% టెలికమ్యూనికేషన్స్, మెకానికల్, ఎలక్ట్రికల్ మొదలైన వివిధ విభాగాలకు సంబంధించి నిర్వహిస్తున్న వివిధ భద్రతా ఆడిట్‌లు మరియు ప్రత్యేక డ్రైవ్‌లను కూడా జనరల్ మేనేజర్ సమీక్షించారు. అధికారులు చేపడుతున్న భద్రతా తనిఖీలను ఆయన సమీక్షించారు. ఏవైనా లోపాలు కనిపిస్తే వీలైనంత త్వరగా సరిదిద్దాలని ఆయన అన్నారు. జనరల్ మేనేజర్ జోన్ వ్యాప్తంగా రైలు కార్యకలాపాల భద్రతను సమీక్షించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండటానికి షార్ట్‌కట్ పద్ధతులను పూర్తిగా నివారించాలని ఆయన పునరుద్ఘాటించారు. అన్ని భద్రతా మార్గదర్శకాలను పాటించేలా తరచుగా క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించాలని ఆయన అధికారులకు సూచించారు. సంజయ్ కుమార్ శ్రీవాస్తవ జోన్‌లోని ఆరు డివిజన్‌లలోని అన్ని రైల్వే స్టేషన్లలో దివ్యాంగుల సౌకర్యాల ఏర్పాటును సమీక్షించారు . రైల్వే బోర్డు సూచనల మేరకు స్టేషన్ల వారీగా దివ్యాంగుల సౌకర్యాలను ఆయన సమీక్షించారు. నిర్ధారించిన గడువు లోపు వాటిని పూర్తిగా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ప్రస్తుత సౌకర్యాలను కూడా ఆయన సమీక్షించారు మరియు అవసరమైతే ఏవైనా మెరుగుదలలు వెంటనే చేపట్టాలని ఆదేశించారు.

## బెస్ట్ క్యాటరింగ్ స్వర్విస్ అచివమెంట్ అవార్డ్ దక్కించుకున్న శ్రీ దీపికా క్యాటరింగ్

నిజాంపేట్ మేజర్ న్యూస్ : బెస్ట్ క్యాటరింగ్ స్వర్విస్ అచివమెంట్ అవార్డ్ ను శ్రీ దీపికా క్యాటరింగ్ దక్కించుకుంది. ఈ సందర్భంగా కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, రాష్ట్ర మంతులు సితక్క ఆధ్వర్యంలో శ్రీ దీపికా క్యాటరింగ్ అధినేత శ్రీనివాస్ కు అవార్డు ప్రధానం చేశారు. సోమవారం ఆల్విన్ కాలనీ 124 డివిజన్ పరిధిలో మహంకాళి నగర్ నివాసి మాధారపు శ్రీనివాస్ ప్రముఖ ఛానల్ రాజ్ న్యూస్ అద్వర్యం వివిధ రంగలవారికి అవార్డులు ప్రదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా గణేష్ మాట్లాడుతూ రాజ్ న్యూస్ వివిధ రంగాల వారీగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రుడికరించి ఆ రంగంలో నైపుణ్యం కలిగిన సంస్థలకు అవార్డులు అందించడం జరిగిందన్నారు. క్యాటరింగ్ సర్వీస్ అనేది మాములు విషయం కాదని క్వాంటిటి, క్వాలిటీ టైమింగ్ పక్కాగా పాటించిన వారికి మాత్రమే ఇలాంటి అవార్డుకు అర్హులు



అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్ సూరిబాబు శ్రీనివర్ రాజ్, న్యూస్ రిపోర్టర్ దామోదర్ రెడ్డి, దీపికా క్యాటరింగ్ సిబండి అభిమానులు పాల్గొన్నారు.

## యూరియా పంపిణీ ప్రక్రియను పరిశీలించిన ఏడిఏ.బి జె సురేష్ బాబు

**- డీలర్ అందరూ కచ్చితంగా వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలి - రైతులందరూ నానో యూరియా వాడేలా ప్రోత్సహించాలి**



మొయినాబాద్ మేజర్ న్యూస్ సెప్టెంబర్( 8) డీలర్లు అందరూ వ్యవసాయ అధికారుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని అనధికారిక ప్రమాణాలలో ఎరువుల నిల్వలు చేయకూడదని చేవెళ్ల ఏడిఏ బిజీ సురేష్ బాబు అన్నారు సోమవారం మొయినాబాద్ మండల వ్యవసాయ అధికారి అనురాధ ఆధ్వర్యంలో యూరియా పంపిణీ ప్రక్రియను ఆయన పరిశీలించారు అనంతరం మండల మున్సిపాలిటీ పరిధిలోని ఫర్టిలైజర్ డీలర్లతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీలర్ ఎవరు తమ షాపుల్లో అనర్ధికారిక ఎరువుల నిల్వలు ఉంచకూడదని అన్నారు ఎన్ఆర్పి రేటుకు భిన్నంగా రైతులకు మందులు కానీ ఎరువులు కానీ అమ్మకూడదని తెలిపారు ప్రతి డీలర్ బిల్ పుస్తకాల్లో సక్రమంగా ఎంట్రీ ఈ పి ఓ ఎస్ యంత్రంలో నమోదు చేయాలని అన్నారు ఇపిఓఎస్ బిల్ జనరేట్ అయిన తర్వాతనే యూరియా పంపిణీ చేయాలన్నారు ముఖ్యంగా యూరియా అధికంగా వాడితే నేల ఆరోగ్య త పాడై మొక్కకు ప్రతికూల ప్రభావం చూపుతుందని రైతులకు అవగాహన కలిగించాలన్నారు సాధారణ యూరియాకు బదులుగా నానో యూరియాను వాడేలా రైతులను ప్రోత్సహించాలని నానో యూరియా మరింత సమర్థవంతంగా పనిచేస్తుందని ఆయన అన్నారు రైతులు తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని గుర్తు చేశారు ఇకనుంచి యూరియా మొయినాబాద్ రైతు వేదికలో లభ్యమవుతుందని రైతులు గుంపులు గుంపులుగా ఏర్పడకుండా టోకెన్ సిస్టం ద్వారా యూరియా పొందవచ్చు అని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని ఎరువుల డీలర్లు ఏ ఈ ఓ లు సునీల్ కుమార్ ఏ కుమార్ పాల్గొన్నారు.

# కళాకారులకు ఆహ్వానం

రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 8 : ప్రజాపతి కల్చరల్ ఈవెంట్ ఆధ్వర్యంలో దశావతారం నృత్య నివేదన కార్యక్రమాన్ని ఈనెల 20వ తేదీ కెపిహెచ్ బి కూకట్ పల్లి వారాహి స్వామి ఆలయంలో నిర్వహిస్తున్నట్లు ప్రజాపతి కల్చరల్ ఈవెంట్ చైర్మన్ ఫణింద్ర కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో వివిధ రాష్ట్రాలలో అనేక కార్యక్రమాలను నిర్వహిస్తూ కళాకారులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. వర్ధమాన కళాకారులను ప్రోత్సహించడమే తమ సంస్థ లక్ష్యమన్నారు. కూచిపూడి, భరతనాట్యం, కథక్, ఒడిసి, పేరిణి నాట్యాంశాలను ప్రదర్శించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల కళాకారులు ఈనెల 15వ తేదీ వరకు పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. కళాకారులకు సర్టిఫికెట్స్, మెడల్స్ తో సత్కరించనున్నట్లు చెప్పారు. మరిన్ని వివరాలకు సెల్: 79014 00222, 9440480543 నెంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు.

నృత్య నివేదన కార్యక్రమంలో కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# పార్క్‌లు అభివృద్ధి చేయాలి

**కార్పొరేటర్ శ్రవణ్**



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: పార్క్ లను అభివృద్ధి చేయాలని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ కోరారు. సోమవారం మల్కాజిగిరి డీసీ జకియా సుల్తానా ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమానికి కార్పొరేటర్ శ్రవణ్ హజరై వివిధ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకుని వెళ్ళారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మారుతీనగర్, ఓల్డ్ మల్కాజిగిరి, నేరేడ్ మెట్, విష్ణుపురి కాలనీ లలో పార్క్ ల అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని కోరారు. పార్కులో లైబ్రరీ కోసం ఓ రూమ్ ఏర్పాటు చేయాలన్నారు. అనుకోని వర్షాల వల్ల ఆగిన రోడ్ల పనులను పునరుద్దరించాలని ఆయన కోరారు. అనేక మంది మధ్య తరగతి వారు నూతన ఇళ్ల పర్మిషన్ కోసం చేసుకుంటే వాటిని, అధికారు లు పెండింగ్ పెట్టారని, వారికీ వెంటనే సమాధానాలు ఇవ్వాలని కార్పొరేటర్, డీసీ జకియా సుల్తానాను కోరారు.

# కుత్బుల్లాపూర్, గాజులరామారం సర్కిల్‌లో ప్రజావాణి కార్యక్రమం





నిజాంపేట్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్, గాజులరామారం సర్కిల్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో సోమవారం ఫిర్యాదుల వెల్లువెత్తయి. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపాల్ కార్పొరేషన్ కత్బుల్లాపూర్ సర్కిల్ -25 లో అలాగే గాజులరామారం సర్కిల్ -26లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ లోఇంజనీరింగ్ 1, టౌన్ ప్లానింగ్ 4, శానిటేషన్ 1, యూ. బి. డి1, మొత్తం 7 దరఖాస్తులు రాగా, గాజులరామారం సర్కిల్ లో ఇంజనీరింగ్ 5, టౌన్ ప్లానింగ్ 1 మొత్తం 6 దరఖాస్తులు అందాయి. ప్రజల విన్నపాల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వహించకుండా సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అధికారులు తెలియజేశారు.

# సాంకేతిక ఆవిష్కరణల ద్వారా వ్యర్థాల నిర్వహణపై ఈఎస్సీఐలో అంతర్జాతీయ సదస్సు

## ఈఎస్సీఐ డైరెక్టర్ డాక్టర్ జి.రామేశ్వరరావు



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): వికసిత్ భారత్ కింద 2050 నాటికి భారతదేశం జీరో వేస్టేజ్ సాధించేదిశగా ప్రయత్నాలు సాగుతున్నాయని తెలంగాణ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ చైర్మెన్ డాక్టర్ ఎం.సత్యనారాయణ అన్నారు. దేశంలో రోజుకు ఒక లక్షా అరవై వేల మెట్రిక్ టన్నుల వ్యర్థాలు ఉత్పత్తి కాగా, వీటిలో ఎక్కువభాగం ఆహార పదార్థాలు ఉంటున్నాయని, నగరీకరణ పెరుగుతున్నకొద్దీ పరిశ్రమలు, ఆసుపత్రులు, వాణిజ్య స్థలాలు, ఇళ్ల నుండి వస్తున్న వ్యర్థాలను ప్రభుత్వం శుద్ధి చేస్తున్నప్పటికీ మనిషిలో మార్పు వచ్చినప్పుడే వ్యర్థాల ఉత్పత్తి తగ్గుతుందన్నారు. సాంకేతిక ఆవిష్కరణల ద్వారా వ్యర్థాల నిర్వహణపై గచ్చిబౌలి లోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ అఫ్ ఇండియా నిర్వహించిన రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు సోమవారం 8-9-2025 న ప్రారంభయింది, సదస్సుకు ముఖ్య అతిధిగా హాజరైన సత్యనారాయణ మాట్లాడుతూ సాలిడ్ వేస్ట్ మేనేజిమెంట్ లో భాగంగా రెఫ్యూజ్, రెడ్యూస్, రీ యూజ్, రీ పర్పస్, రీ సైకిల్ పద్దతుల ద్వారా వ్యర్థాల శుద్ధి జరుగుతున్నప్పటికీ, భూ ఉపరితలంమీద ఇప్పటికే 55 మీటర్ల ఎత్తుకు వ్యర్థాల గుట్టలు పెరిగిపోయాయని, ప్రకృతి వైపరీత్యాలైన భూకంపాలు, వరదలతో ఇంకా ఎక్కువ నష్టం వాటిల్లకముందే సంఘంలో మార్పు రావాలన్నారు, కమ్యూనిటీ పార్టిసిపేషన్ ద్వారా మాత్రమే వ్యర్థాలను తగ్గించుకున్నపుడు పర్యావరణం కూడా సహకరిస్తుందన్నారు. సీనియర్ ఇంజనీర్ రాంకీ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఇండిపెండెంట్ డైరెక్టర్ డాక్టర్ పి. జి. శాస్త్రి ప్రధాన వక్తగా మాట్లాడుతూ వేస్ట్ మేనేజిమెంట్ పై మరొక దశాబ్దం తరువాత సమావేశాలు పెట్టుకుంటే లాభం లేదంటూ, ఈ లోపు మాత్రమే జీరో వేస్ట్ సాధించాలన్నారు. సింధు నాగరికతలోనే వర్షపు ప్రతి నీటి చుక్కను సంకెన్ పిట్స్, ఆర్టిఫీషియల్ రిజర్వాయర్, ఇన్ ఫిల్టరేషన్ వాటర్, ల్యాండ్ స్కేప్ గ్రీన్ స్పేస్, రెయిన్ గార్డెన్, తదితర పద్ధతుల ద్వారా నీటిని పునర్వినియోగం చేసుకున్నారని, అర్బన్ వాటర్ సైకిల్ తో సర్క్యులర్ ఎకానమీ ఆనాడే ఉందన్నారు. భవిష్యత్తులో ప్లానెట్ బి అనేది ఏదీ ఉండదని, ఉన్న ప్లానెట్ ఏ ను కాపాడుకోవాలన్నారు నేషనల్ బయో డైవర్సిటీ మాజీ చైర్మెన్, అరుణాచల్ ప్రదేశ్ మాజీ చీఫ్ ప్రిన్సిపాల్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ అచలేందర్ రెడ్డి మాట్లాడుతూ సుస్థిర అభివృద్ధి లక్ష్యాల్లో గోల్ నంబర్ తొమ్మిది, పదకొండు, పన్నెండు మౌలిక సదుపాయాలతో కూడిన పారిశ్రామిక ఆవిష్కరణ, సుస్థిరమైన నగరాలకు ప్రజా సంఘాల బాధ్యత, బాధ్యతాయుతమైన వినియోగం ఉత్పత్తి మొదలైనవి స్థిరమైన వ్యర్థాల నిర్వహణ గురించి తెలియచేస్తుందన్నారు. రీ థింక్, రీ గిఫ్ట్ కూడా స్థిరమైన వ్యర్థాల నిర్వహణలో భాగమన్నారు. పర్యావరణ సంబంధమైన ప్రత్యేక బడ్జెట్ ను ప్రభుత్వాలు ప్రవేశపెట్టి వాటిలోని సవాళ్ళను ఎదుర్కోవాలన్నారు. ప్రపంచ బ్యాంక్ కన్సల్టెంట్ డాక్టర్ ఏ. మోహన్ మాట్లాడుతూ ఫిన్లాండ్, స్కాట్లాండ్, ఇటలీ, ఇజ్రాయిల్ ఘన వ్యర్థాల నిర్వహణలో అద్భుతమైన దేశాలని, ఈ- వేస్ట్ మేనేజిమెంట్ విధానం అక్కడ ఒక వ్యక్తితో ప్రారంభమవుతుందన్నారు. ప్రతి వ్యక్తి, ప్రతి ఇల్లు కూడా వ్యర్థాలను రీ సైక్లింగ్ చేస్తారు. అక్కడ ఏదీ వ్యర్థ పదార్థం ఉండదు. కుటుంభశ్రీ పేరుతో కేరళలో ఈ విధానం అమలవుతుందని, కర్ణాటకలోని కొన్ని ప్రాంతాల్లో కూడా ప్రజలే సంఘటితంగా ఈ- వేస్ట్ మేనేజిమెంట్ పద్ధతిని పాటి స్తున్నారన్నారు. రీ సస్టైనబిలిటీ లిమిటెడ్ వైస్ చైర్మెన్ డాక్టర్ ఎం, గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ... నిర్వహణలో మగవారికన్నా ఆడవాళ్లు అద్భుతంగా పనిచేస్తారని, ఇంటిలోని ప్ర ఎంతకాలం ఉపయోగపడితే అంతకాలం వాడటానికి వారు వెనకాడరని, చిన్నపాటి నష్టం జరిగిందంటే నిర్లక్ష్యంగా అవతల పారేస్తారన్నారు. దేశంలోని ప్రతి వ్యక్తి సగటుగా ఒక కిలో వ్యర్థాలను ప్రతిరోజూ పారవేస్తూ పర్యావరణాన్నినాశనం చేస్తున్నారన్నారు. ఇంటిలోని చెత్తబుట్టను పరిశీలించి చూస్తే వాటిలో పనికి వచ్చేవి చాలా కనబడతాయని, అయితే, వ్యర్థాలనుండి గ్యాస్, కరెంట్, కంపోస్ట్ లు మాత్రం ఉత్పత్తులు జరుతున్నాయన్నారు. టెక్నికల్ కమిటీ చైర్మెన్ డాక్టర్ ఐ. సత్యనారాయణ రాజు మాట్లాడుతూ, వ్యర్థాల ఉత్పత్తి, సేకరణ, రవాణా, వ్యర్థాల శుద్ధి, ప్రాసెసింగ్, ద్రవ వ్యర్థాల నిర్వహణ, విధానాలు నియంత్రణ, సర్క్యులర్ ఎకానమీ, సాంకేతిక ఆవిష్కరణలు, స్వచ్ఛ్ మిషన్లో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ వాడకం మొదలైన విషయాలపై మేధావులైన వక్తలతో ఉపన్యాసాలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా వివిధ విభాగాధిపతులు డాక్టర్ వెంకటరెడ్డి, రాజశేఖర రెడ్డి, ఉబ్బ విద్యాసాగర్, రామ కిషోర్, ఎస్. లక్ష్మి కాంత రావు, డాక్టర్ పి. రాజారావు తో పాటుగా పలువురు ఫ్యాకల్టీ సభ్యులు పాల్గొన్నారు. సమావేశంలో పలువురు అకాడెమీషియన్స్, రీసెర్చ్ స్కాలర్స్, స్కూల్ అఫ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ స్టడీస్, ఎం.జి.ఐ.టి. సెయింట్ పీటర్స్ కాలేజ్ విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం ఎన్విరాన్మెంట్ మరియు సెంటర్ ఫర్ క్లయిమేట్ ఛేంజ్ విభాగాల అధిపతులు డాక్టర్ చంద్రకళ, డాక్టర్ ఆది నరేష్, నాగ మల్లేశ్వర రావు, ప్రకాష్, పర్యవేక్షణలో

# జల్‌పల్లిలో ప్లాస్టిక్ భూతం



జల్‌పల్లి మేజర్ న్యూస్ :ప్లాస్టిక్ కవర్ల వాడకం తప్పనిసరి అయ్యింది. నిత్య జీవితంలో ఉదయం లేచిన మొదలు రాత్రి పడుకునే వరకు అనేక ప్లాస్టిక్ వస్తువులను వాడుతూ ప్రాణాలతో చెలగాట మాడు తున్నాం. దీనికి తోడు జల్ పల్లి మున్సిపాలిటీలో విచ్చలవిడిగా అనుమతులు లేని ప్లాస్టిక్ గోడౌన్లు ఏర్పడ్డాయి. రాత్రి వేళల్లో ప్లాస్టిక్ కవర్లను కాలుస్తూ స్వచ్ఛమైన గాలిని కలుషితం చేస్తున్నారు. రసాయనాలతో కూడిన ఈ ప్లాస్టిక్ మానవుడితో సహా సమస్త జీవజలానికి, పర్యావరణానికి హాని కలుగజేస్తున్న ప్లాస్టిక్ నియంత్రణకు మాత్రం జల్ పల్లి మున్సిపల్ అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు. వాడి పరేసిన ప్లాస్టిక్ వ్యర్థాలను నగర ప్రాంతాల నుంచి సేకరించి, జల్ పల్లిలో అనుమతులు లేకుండా ఏర్పాటు చేసుకున్న గోడౌన్లకు తరలిస్తున్నారు. కొన్ని గోడౌన్లలో ప్లాస్టిక్ వ్యర్థాల నుండి దుర్వాసన చెంది స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వాలు ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రిస్తున్న, జల్ పల్లిలో మాత్రం విచ్చలవిడిగా ప్లాస్టిక్ నిల్వ, వాడకం కొనసాగుతుంది. మున్సిపాలిటీ ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలు చెత్తను ప్లాస్టిక్ కవర్లలో నింపి రోడ్డు మార్గాన పడేయడంతో మూగజీవాలు వాటిని తిని ప్రాణాలు పోగొట్టుకునే పరిస్థితి ఏర్పడింది. మున్సిపల్ అధికారులు ప్లాస్టిక్ వాడకం పట్ల ప్రజలకు అవగాహన కల్పించి, జల్ పల్లిలో నిల్వ చేస్తున్న ప్లాస్టిక్ గోడౌన్లపై, కిరాణా షాపులలో విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకొని, ప్లాస్టిక్ నియంత్రణకు కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## గోదావరి జలాలతో నగరవాసులకు

# దాహార్తి తీరనుంది...

నిజాం పాలకులు 1908 లో మోక్షగుండం విశ్వే శ్వరయ్య చేత ఉస్మాన్ సాగర్ హిమాయత్ సాగర్ జలాశయాల ఆయకట్టులను కట్టి. వరదలు ఉప్పెనెల బారి నుండి నగర ప్రజలను కాపాడడమే కాకుండా నగర ప్రజల దాహార్తిని తీర్చారన్నారు. ప్రతి సంవత్సరం హైదరాబాదు నగరంలో జనాభా పెరగడంతో నీటి సమస్య కూడా పెరిగిందన్నారు. ప్రజల దాహార్తి తీర్చడానికి ఆనాడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మంజీరా జలాలతో నగర ప్రజల దాహార్తి తీర్చిందని గుర్తు చేశారు. దాని తర్వాత అధికారంలో ఉన్న పాలకులు ఎవరు కూడా నగర ప్రజల దాహార్తిని తీర్చడానికి ఎలాంటి కార్యక్రమాలు చేపట్టలేకపోయారు. మరల 10 సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రస్తుతం జనాభాకు అనుగుణంగా శాశ్వత త్రాగునీటి సమస్యకు పరిష్కారం కోసం 73 60 కోట్లతో 20 టీఎంసీ గోదావరి జలాలను ఉస్మాన్ సాగర్ హిమాయత్ సాగర్ జలాశయాలను నింపి నగరవాసుల కు మంచి నీటిని అందించబోతున్నామని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుతో మంచినీటి సమస్య తీరుతుందని ఉద్ఘాటించారు. నగరవాసుల మంచినీటి సమస్య తీర్చడమే కాకుండా నల్గొండ జిల్లాలోని ఫ్లోరైడ్ బాధ్యులను కూడా కాపాడుతామన్నారు. వికారాబాద్ లో ప్రారంభమైన ముచ్కుందా నది మూసి నదిగా మారి కృష్ణానది లో కలిసే వరకు అందులోని నీరు విషం గా మారిందని అన్నారు. భువనగిరి ఆలేరు ప్రాంతాలలోని విషం నీటిని తాగి మూగజీవాలు ప్రాణాలు వదిలేస్తున్నా యన్నారు. ఆ ప్రాంతంలో పుట్టబోయే బిడ్డలు అంగ వైకల్యంగా పుడుతున్నారని తెలిపారు. మూసీ నది కారణంగా నల్గొండ జిల్లా ప్రజలు అనారోగ్య పాలవుతున్నారని సూచించారు. ఇంత ప్రమాదకరంగా మూసి నది లోని నీరు మారితే ప్రక్షాళన చేయాలా వద్దా అని ప్రశ్నించారు. మూసీ నదిని ప్రక్షాళన చేస్తాను అని నలగొండ ప్రజలకు మాటిచ్చిన. వారికి ఇచ్చిన మాట ప్రకారం మూసీ నదిని సుందరీ కరణ చేసి తీరుతామన్నారు. మూసీ నది ప్రక్షాళన చేయ డం వలన హైదరాబాదు నగరం ప్రపంచంలోనే గొప్ప పర్యాటక ప్రాంతంగా మారుతుందని అన్నారు. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించిన ఎన్ని సమస్యలను తెచ్చిన వాటిని సమన్వయంతో పరిష్కరించుకుంటూ మూసి ప్రక్షాళన చేసి చూపి స్తామన్నారు. హైదరాబాదులోని డ్రైనేజీ నీరు మూసినదిలో కలవకుండా ఎస్ టి పీ లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మహారాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి త్వరలో ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును ప్రారంభించి పరిగి తాండూర్ వికారాబాద్ చేవెళ్ల ప్రాంతాల కు గోదావరి జలాలను అందిస్తామన్నారు. మూసీ నది మురికి కూపంలో మారింది దాని ప్రక్షాళన చేసుకోవాల్సిన అవసరం ఉంది. నరేంద్ర మోడీ గుజరాత్ లోని సబర్మతి నది ఉత్తర ప్రదేశ్ లోని. గంగా నది, ఢిల్లీ లో యమునా నదులను ప్రక్షాళన చేసి అభివృద్ధి చేసుకున్నప్పుడు హైదరాబాదులోని మూసీ నదిని ఎందుకు అభివృద్ధి చేసుకోవద్దని బిజెపిని ప్రశ్నించారు. పార్టీలకతీతంగా నగర అభివృద్ధికి అందరూ కలిసి రండి అని పిలుపునిచ్చారు. కడుపులో విషయం పెట్టుకొని ప్రాజెక్టులను ఆపకండి. ప్రపంచంలోనే గొప్ప నగరంగా తీర్చిదిద్దడానికి మీ అందరి సహకారం ఉండాలన్నారు. హైదరాబాద్ నగరాన్ని ప్రపంచంలోనే సుందరమైన నగరంగా తీర్చిదిద్ది లక్షలాదిమంది ఉద్యోగులకు ఉద్యోగ అవకాశాలను కల్పించుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్ బాబు, గడ్డం వివేక్, పొన్నం ప్రభాకర్, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బోర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్, పరిగి , ఇబ్రహీంపట్నం, భువనగిరి నాంపల్లి ఎమ్మెల్యేలు ,ఎమ్మెల్సీలు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ టికెట్ నాగార్జునరెడ్డికే ఇవ్వాలి

## అధిష్టానాన్ని కోరుతున్న నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు







వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: త్వరలో జరుగనున్న జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ టికెట్‌ను పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖ వ్యాపారవేత్త దేవిరెడ్డి నాగార్జున రెడ్డికే ఇవ్వాలని నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు అధిష్టానాన్ని కోరుతున్నారు. నియోకజవర్గంలోని వెంగళరావునగర్ డివిజన్ మధురానగర్‌లో సోమవారం కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన పార్టీ కార్యకర్తలు, నాయకులు ముక్త కంఠంతో నాగార్జునరెడ్డి నాయకత్వానికి జై పలికారు. దశాబ్దాల కాలంగా తమతోనే ఉంటూ, తమలో ఒక డిగా అందరి మేలు కోరుతూ, ఎన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో పాలుపంచుకోవడమేగాక, పలు సేవా కార్యక్రమాలతో మంచి పేరు తెచ్చుకున్న నాగార్జునరెడ్డి స్నేహశీలి, మంచి మనసున్న మనిషని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇటువంటి నాయకుడికి ఈ ఉప ఎన్నికలో టికెట్ ఇస్తే గెలుపు వరిస్తుందని, ఈ గెలుపే జూబ్లీహిల్స్ అభివృద్ధిలో ఒక మలుపుగా మారుతుందని పలువురు పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఎంతో కాలంగా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ, డివిజన్ అధ్యక్షుడిగా, వివిధ కాలనీల సంక్షేమ సంఘాల అధ్యక్షునిగా, ఉపాధ్యక్షునిగా ఉంటూ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని, పలు దేవాలయాలకు ఛైర్మన్‌గా, మెంబర్‌గా, మంచి క్యాడర్ తోడున్న నాయకునిగా నాగార్జురెడ్డే ఈ ఎన్నికల్లో పార్టీ విజయానికి సరైన అభ్యర్థి కాగలడని వారు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కాలనీలతోపాటు, నియోజకవర్గంలోని అన్ని బస్తీల్లో సైతం మంచి పట్టుండడంతోపాటు, స్థానిక సమస్యలపై సరైన అవగాహన కలిగిన దేవిరెడ్డి నాగార్జునరెడ్డి విషయంలో పార్టీ అధిష్టానం సరైన నిర్ణయం తీసుకుని ఈ ఉప ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నుండి పోటీ చేయడానికి టికెట్ కేటాయించాలని కోరారు. పార్టీ అధిష్టానం టికెట్ ఇస్తే తామంతా కలిసికట్టుగా, సైనికుల్లా పనిచేసి నాగార్జునరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ఈ సందర్భంగా తీర్మానించారు. అనంతరం నాగార్జునరెడ్డి మాట్లాలడుతూ ఈ ఉప ఎన్నికలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి కట్టుగా పనిచేసి పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవాలని సూచించారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని, ఎన్నిక పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు చిలకల వెంకటేశ్వరరావు, హనుమంతరావు యాదవ్, సోమ పటేల్, కే.రాజశేఖర్, రేఖ, అశోక్, నాయుడు, రవికుమార్, జయశ్రీ, మహబూబ్, బాబ్ జాన్, వెంకట్రామిరెడ్డి, గురుమూర్తి, శివకుమార్, ఉపేందర్‌రెడ్డి, చారి, నటరాజ్, రాంచందర్, అజయ్ కుమార్, షేక్ సుల్తానా, మల్లిఖార్జున్, సి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.